Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU




అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue) : 313 పేజీలు (Pages) : 8 వెల : రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

గురువారం, 30 - 7 - 2026

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com NI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం : 2015

## ఏపీలో ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్ల తయారీకి తైవాన్ కంపెనీల ఆసక్తి

### - సీఎం చంద్రబాబు, ఐటీ మంత్రి నారా లోకేష్‌లతో తైవాన్ ప్రతినిధి బృందం భేటీ





**అమరావతి, (రాజధాని వార్తలు):** ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్లు సహా అధునాతన తయారీ, సాంకేతిక రంగాల్లో ఏపీతో భాగస్వామ్యాన్ని మరింత పెంచుకునే దిశగా తైవాన్ పారిశ్రామిక ప్రతినిధుల బృందం సీఎం చంద్రబాబుతో భేటీ అయ్యింది. తైవాన్ కంపెనీలు, పరిశ్రమలకు చెందిన ఉన్నతస్థాయి ప్రతినిధుల బృందం రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రితో వివిధ అంశాలపై చర్చలు జరిపింది. తైవాన్‌కు చెందిన డెల్టా ఎలక్ట్రానిక్స్, బెన్ క్యూ, సీబీటీసీ బ్యాంక్, డైమెర్కో, మాస్టర్ హిల్, నాన్ పావోరెసిన్స్, ఎవర్ క్లియర్ ఎన్విరానమెంటల్ ఇంజనీరింగ్, షెంగ్ హుయ్ టెక్, టెక్ టాప్ ఇంజనీరింగ్, కేఎస్ టెర్మినల్స్, శాండ్ సన్, జిలీ కనస్ట్రక్షన్స్ అండ్ ఇంజనీరింగ్, కపెల్లా స్టోర్స్ వంటి అంతర్జాతీయ స్థాయి దిగ్గజ సంస్థల కంపెనీల ప్రతినిధులు ముఖ్యమంత్రితో భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందిస్తున్న పారిశ్రామిక అనుకూల విధానాలు, ప్రపంచ స్థాయి మౌలిక వసతులు, పోర్టులు, ఎయిర్ పోర్టులు, రైలు, రోడ్డు మార్గాల వంటి పటిష్టమైన లాజిస్టిక్స్ నెట్వర్క్ సహా ఏపీలోని తయారీ రంగ ఎకోసిస్టమ్ గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు తైవాన్ ప్రతినిధుల బృందానికి వివరించారు. ఎలక్ట్రానిక్స్, సెమికండక్టర్లు, ఐటీ, అడ్వాన్స్డ్ మాన్యుఫాక్చరింగ్ సహా ఎగుమతి ఆధారిత పరిశ్రమలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడిదారులకు విధానపరమైన స్థిరత్వం, వేగంగా అనుమతులు జారీ చేయటంతో పాటు పూర్తి స్థాయి ప్రోత్సాహాన్ని అందించడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం స్పష్టం చేశారు. భారత్‌లో తమ దేశానికి చెందిన సంస్థలు ఇప్పటికే తయారీ రంగంలో కీలకంగా ఉన్నాయని తైవాన్ ప్రతినిధులు ముఖ్యమంత్రికి వివరించారు. ఏపీలో తమ కార్యకలాపాలను విస్తరించేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించారు. తయారీ రంగం, సాంకేతికత, పారిశ్రామికాభివృద్ధిలో పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని చర్చల సందర్భంగా ఏకగ్రీవంగా అంగీకారం కుదిరింది.

**ఐటీ మంత్రితో తైవాన్ బృందం చర్చలు**

అనంతరం ఐటీ, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్, ఆర్టీజీఎస్ శాఖల మంత్రి నారా లోకేష్‌తో తైవాన్ ప్రతినిధుల బృందం ప్రత్యేకంగా భేటీ అయ్యింది. ఏపీలో మానవ వనరుల అభివృద్ధి, నైపుణ్యాల కల్పన విద్యాపరమైన సహకారంపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు.

తైవాన్‌కు చెందిన మాన్యుఫ్యాక్చరింగ్, టెక్నాలజీ రంగాలలోని ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేలా ఏపీకి చెందిన యువతకు తగిన నైపుణ్యం, టెక్నికల్ ట్రైనింగ్ సహా ఉన్నత విద్య భాగస్వామ్యాలపై తైవాన్ ప్రతినిధుల బృందంతో చర్చలు జరిగాయి. ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్ల తయారీ, ప్రిసిషన్ ఇంజనీరింగ్, ఇండస్ట్రియల్ ఆటోమేషన్, హెల్త్‌కేర్, ఇతర హై-స్కిల్ రంగాలలో పరస్పర సహకారం అందించుకోవాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. ప్రపంచ స్థాయి నైపుణ్య గ్రిడ్‌ను నిర్మించడంతో పాటు మాండరిన్ భాషలో శిక్షణ, పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా సర్టిఫికేషన్, ఇంటర్న్‌షిప్‌లు, విద్యార్థి-ఫ్యాకల్టీ మార్పిడి కార్యక్రమాలు, సంయుక్త పరిశోధనలు, ఉద్యోగ-సన్నద్ధత కార్యక్రమాలపై కూడా చర్చలు జరిగాయి. తైవాన్- ఏపీ మధ్య ఈ సమావేశం కీలక మైలురాయిగా నిలవనుంది.

## భోగాపురం విమానాశ్రయం ప్రారంభోత్సవ ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయండి

### - ప్రధాని పర్యటన విజయవంతానికి సమన్వయంతో పనిచేయాలి

### - భోగాపురంలో ప్రధాని పర్యటన ఏర్పాట్లపై మంత్రి నారా లోకేష్ సమీక్ష





**భోగాపురం, (రాజధాని వార్తలు):** విజయనగరం జిల్లా భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవ ఏర్పాట్లను త్వరితగతిన పూర్తిచేయాలని, ప్రధాని పర్యటన విజయవంతానికి ప్రతిఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. ఆగష్టు 1వ తేదీన రాష్ట్రంలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లపై భోగాపురం విమానాశ్రయంలో కేంద్ర విమానయాన శాఖ మంత్రి కే.రామ్మోహన్ నాయుడుతో కలిసి అధికారులు, మంత్రులు, ప్రజాప్రతినిధులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రహదారుల పనులు, పార్కింగ్, టెర్మినల్ బిల్డింగ్, బహిరంగ సభ వేదిక, భద్రత, జనసమీకరణ, ప్రోటోకాల్ గ్యాలరీ, భోజనం, రవాణా ఏర్పాట్లపై ఇప్పటివరకు చేపట్టిన చర్యలను అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా అధికారులకు మంత్రి నారా లోకేష్ పలు సూచనలు చేశారు. విమానాశ్రయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి 32 నియోజకవర్గాల నుంచి దాదాపు 3 లక్షల మంది హాజరవుతారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని మంత్రి ఆదేశించారు. బహిరంగ సభ వేదికలో వీవీఐపీ సీటింగ్ సామర్థ్యాన్ని 520 నుంచి వెయ్యికి పెంచామని, వీఐపీ 3వేలు, వెయ్యి మంది ఛాంపియన్స్, విమానాశ్రయానికి భూములు ఇచ్చిన వారు ఆసీనులయ్యేలా ఏర్పాట్లు చేసినట్లు అధికారులు వివరించారు. విమానాశ్రయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యే ప్రజల కోసం ప్రధాన రహదారికి ఇరువైపులా 20 భోజనం కౌంటర్లు ఏర్పాటు చేయాలని సమావేశంలో నిర్ణయించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రజాప్రతినిధులు బాధ్యత తీసుకోవాలని మంత్రి లోకేష్ సూచించారు. విద్యార్థుల విషయంలో అధికారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, అంబులెన్స్‌లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు అనగాని సత్యప్రసాద్, కే.అచ్చెన్నాయుడు, వంగలపూడి అనిత, గుమ్మడి సంధ్యారాణి, కొలుసు పార్థసారథి, బీసీ జనార్ధన్ రెడ్డి, డోలా బాలవీరాంజనేయ స్వామి, గొట్టిపాటి రవికుమార్, కొండపల్లి శ్రీనివాస్, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యేలు అదితి గజపతిరాజు, కళా వెంకట్రావు, ఏలూరి సాంబశివరావు, పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, అరిమిల్లి రాధాకృష్ణ, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి కిలారు రాజేష్, కార్యక్రమాల కమిటీ కోఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ రాజు, నెల్లూరు జిల్లా టీడీపీ అధ్యక్షుడు బీద రవిచంద్ర యాదవ్, మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, విజయనగరం డీసీసీబీ ఛైర్మన్ కిమిడి నాగార్జున, మాజీ ఎమ్మెల్యే ఎస్.వీ.ఎస్.ఎన్ వర్మ, జీఎంఆర్ ఎయిర్ పోర్ట్స్ ఛైర్మన్ జీబీఎస్ రాజు, స్టేట్ మీడియా కోఆర్డినేటర్ బీవీ. రాముడు, ప్రధాని పర్యటన నోడల్ అధికారి ఎంటీ కృష్ణబాబుతో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఉద్యోగాల భర్తీ నోటిఫికేషన్ విడుదల పకడ్బందీగా ఉండాలి

### - జాబ్ కేలండర్-2026 భాగంగా రెండో దశలో 3,168 ఉద్యోగాల భర్తీ - సెప్టెంబర్ 15న నోటిఫికేషన్ విడుదల - జాబ్ కేలండర్-2026పై సమీక్షలో మంత్రుల బృందం దిశానిర్దేశం



**ఉండవల్లి, (రాజధాని వార్తలు):** ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పకడ్బందీ నోటిఫికేషన్ విడుదలకు చర్యలు తీసుకోవాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. జాబ్ కేలండర్-2026పై మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ఉద్యోగాల కల్పనకు ఏర్పాటైన మంత్రుల బృందం ఉండవల్లి నివాసంలో సమీక్ష నిర్వహించింది. ఈ సమావేశానికి మంత్రులు ఆన్ లైన్ ద్వారా హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ శాఖల్లో భర్తీ చేయాల్సిన పోస్టుల గురించి అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జాబ్ కేలండర్-26లో విడుదల చేసిన 10,060 ఉద్యోగాలను నాలుగు దశల్లో భర్తీ చేయనున్నారు. ఇప్పటికే మొదటి దశ కింద వివిధ యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న 1,523 అధ్యాపక పోస్టుల భర్తీకి ఈ ఏడాది మే 15న నోటిఫికేషన్ విడుదల చేశారు. రెండో దశ కింద 3,168 పోస్టుల భర్తీకి ఆగష్టు 15 నోటిఫికేషన్ విడుదల చేయాలని మొదట నిర్ణయించినప్పటికీ.. రాష్ట్రపతి ఉత్తర్వుల అమలులో వివిధ సాంకేతిక కారణాలు, ఉద్యోగ సంఘాల వినతి మేరకు జాప్యం జరిగింది. దీంతో సెప్టెంబర్ 15న నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు.

**అక్టోబర్ 15న 3, 4 దశల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్**

జాబ్ కేలండర్‌లో భాగంగా ఒకేసారి మూడు, నాలుగు దశల్లో ఉద్యోగాల భర్తీకి అక్టోబర్ 15న నోటిఫికేషన్ విడుదలకు చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. మూడో దశలో 2,388, నాలుగో దశలో 2,981 పోస్టులను భర్తీ చేయనున్నారు.

వివిధ విభాగాల్లోని ఖాళీలను డిపార్ట్ మెంట్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని భర్తీ చేయాలని సీఎం గారు నిర్దేశించారని, ఆ దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. రెండో దశలోని 2,388 ఉద్యోగాల్లో 2,225 పోస్టులు హోంశాఖలో భర్తీ చేయనున్నారు. గ్రూప్-1లో ఇప్పటికే సూచించిన ఉద్యోగాల కంటే మరికొన్ని ఉద్యోగాలు పెంచాల్సిన ఆవశ్యకత ఉందని మంత్రుల బృందం అభిప్రాయపడింది. మొత్తంగా 10,060 పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలన్నారు. ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో ఎలాంటి వివాదాలకు ఆస్కారం లేకుండా సకాలంలో పోస్టులు భర్తీ చేసి ప్రతి ఏడాది జాబ్ కేలండర్ విడుదల చేయాలని ఆదేశించారు.

జాబ్ కేలండర్-2026 పూర్తి ఖాళీల వివరాలను ఆరో తేదీన జరిగే కేబినెట్ ముందు ప్రవేశపెట్టనున్నారు. ఈ సమావేశంలో మంత్రులు వంగలపూడి అనిత, పి.నారాయణ, కొండపల్లి శ్రీనివాస్, కందుల దుర్గేష్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్, సాధారణ పరిపాలనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి షంషేర్ సింగ్ రావత్, స్టేట్ లెవల్ పోలీస్ రిక్రూట్ మెంట్ బోర్డు ఛైర్మన్ రాజీవ్ కుమార్ మీనా, ఆర్థికశాఖ కార్యదర్శి వి.వినయ్ చంద్, ఏపీపీఎస్సీ కార్య దర్శి పి.రవి సుభాష్, ఆర్థికశాఖ సంయుక్త కార్యదర్శి గౌతమ్ అల్లాడ పాల్గొన్నారు.

## ఏ పి ఏ ఐ ఎం ఎస్ - 2.0 యాప్ పనితీరును అధ్యయనం చేసిన యూపి స్పెషల్ సి.ఎస్

### - బృందంలో పాల్గొన్న ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు - యాప్ పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేసిన అధికారులు, రైతులు - పరిశీలన అనంతరం యాప్ పనితీరు బాగుందన్న ప్రతినిధి బృందం



**గుంటూరు ప్రతినిధి, (రాజధాని వార్తలు):** ఏపిఏఐఎంఎస్ 2.0 యాప్ పనితీరు ఎలావుంది, ప్రభుత్వం అందిస్తున్న పథకాలు ఈ యాప్‌లో ఎలా అమలవుతున్నాయి అనే విషయాన్ని ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, ట్రాన్స్ ఫార్మేషన్ డిపార్ట్మెంట్ సిఇఓ మనోజ్ కుమార్ సింగ్ ఐఏఎస్ పరిశీలించారు. బుధవారం గుంటూరు జిల్లా పెదకాకాని మండలంలోని పెదకాకాని రైతు సేవా కేంద్రంలో మనోజ్ కుమార్ సింగ్ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం, ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు సంయుక్తంగా పర్యటించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నూతనంగా రైతుల కోసం తీసుకువచ్చిన ఏపీఎఐఎంయస్ 2.0 యాప్ ఎలా పనిచేస్తుందో, రైతులకు ఎటువంటి ప్రయోజనాలు కలుగుతున్నాయి అనే విషయాన్ని వారు నేరుగా రైతులతో మాట్లాడి తెలుసుకున్నారు. గుంటూరు వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు ఎన్ మోహన్ రావు ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పాల్గొనగా, వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులుతో యాప్ యొక్క పనితీరును, రైతులను అడిగి తెలుసుకున్నారు యాప్ ఏ విధంగా పని చేస్తున్నది, దాని వలన ఎన్ని లాభాలు ఉన్నవి తెలుసుకున్నారు. తర్వాత ఏపిఏఐఎంఎస్ 2.0 యాప్‌లోని అన్ని విషయాలను రైతులతో చర్చించారు. ఈ సందర్భంగా గుంటూరు వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు ఎన్ మోహన్ రావు, రైతులు ప్రతినిధి బృందం సభ్యులతో మాట్లాడుతూ ఈ యాప్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతుల కోసం ప్రవేశ పెట్టటం చాలా బాగుందని తెలిపారు. ఇందులో రైతులకు వ్యవసాయానికి సంబంధించిన అన్ని విషయాలు తెలుసుకోవచ్చునని, ఈ యాప్ ద్వారా వ్యవసాయ సమాచారం, వాతావరణ పరిస్థితిలు ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చునని, విస్తీర్ణం వారీగా, పంటల వారీగా ఎరువులు తీసుకొనుటకు, రైతులు సైంటిస్టుల ద్వారా వివిధ పంటల చీడపీడల గురించి తగు సూచనలు తెలుసుకోవచ్చునని, మరియు రైతులు వ్యవసాయ పనిముట్లు కూడా బుక్ చేసికొనుటకు ఉపయోగపడుతుంది అని తెలిపారు. అంతేకాకుండా ఒక్కొక్క రైతుకి ఎరువులు ఎంత మోతాదులో రైతులు సాగు చేసే విస్తీర్ణం బట్టి ఎరువుల వివరాలు తెలుస్తుందని తెలిపారు. యూరియా, డిఏపి ఎరువులు పైరు మొత్తం మీద మూడు దఫాలుగా యాప్ ద్వారా ఇవ్వటం జరుగుతుంది అని తెలిపారు. యూరియా మూడు దఫాల్లో, ఒక్కొక్క దఫాకి 20 రోజులు తేడాతో 3 దఫాలు ఇస్తారని తెలిపారు. యాప్ పనితీరు చాలా బాగుందని రైతులు, అధికారులు వివరించిన తీరు కూడా బాగుందని మనోజ్ కుమార్ సింగ్ ఐఏఎస్ ఆధ్వర్యంలో పర్యటించిన బృందం పేర్కొంది. కార్యక్రమంలో వరల్డ్ బ్యాంకు అధికారులు అజిత్, యోగేష్, రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యాలయ సహాయ సంచాలకులు రమణ, వస్సార్ లాబ్స్ శర్మ, ఆయుష్ దుబె, ఏపిఏఐఎంఎస్ 2.0 యాప్ ప్రాజెక్ట్ మేనేజర్స్ రూపకుమార్, సజ్జనే మాథ్యూ, రోహిత్, రైతు సేవా కేంద్ర సిబ్బంది, జెడ్.బి.ఎన్.ఎఫ్ సిబ్బంది, స్థానిక ఆదర్శ రైతులు. శ్రీకాంత్, శ్రీనివాసరావు, రాజేష్, వేణు, సాంబశివరావు, పలువురు రైతులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలు నెరవేర్చిన కూటమి ప్రభుత్వం 99 శాతం అమలు చేసాం

## - 'రెండేళ్ల నమ్మకం - అభివృద్ధి, సంక్షేమం' ప్రచారంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతమ్మ - అన్నారెడ్డిపాళెంలో రూ.1.64 కోట్లతో అభివృద్ధి, సంక్షేమ పనులు - సీసీ డ్రెయిన్లు సహా గ్రామ సమస్యలన్నీ పరిష్కరించాకే మళ్లీ వస్తానన్న ప్రశాంతమ్మ

**విడవలూరు, (రాజధాని వార్తలు):** కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేసిందని కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతమ్మ అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల వద్దకు తలెత్తుకుని వెళ్లగలదని, ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం పనిచేస్తోందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. మంగళవారం విడవలూరు మండలం అన్నారెడ్డి పాళెంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా 'రెండేళ్ల నమ్మకం–అభివృద్ధి, సంక్షేమం' పేరుతో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ప్రశాంతి రెడ్డి పాల్గొన్నారు. గ్రామంలోని ఇళ్లకు వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై కరపత్రాలు పంపిణీ చేసి ప్రజలకు వివరించారు. అనంతరం గ్రామస్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను ప్రభుత్వం వరుసగా అమలు చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసినప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఇచ్చిన హామీల్లో దాదాపు 99 శాతం అమలు చేశామని పేర్కొన్నారు. ప్రతి నెలా ఒకటో తేదీన అవ్వాతాతలకు రూ.4 వేల పెన్షన్‌ను ఇంటి వద్దకే అందిస్తున్నామని, దివ్యాంగులకు రూ.6 వేలు, మంచానికే పరిమితమైన వారికి రూ.15 వేలు అందజేస్తున్నామని తెలిపారు. తల్లికి వందనం పథకం కింద విద్యార్థుల కోసం తల్లుల ఖాతాల్లో రూ. 15 వేలు జమ చేస్తున్నామని, స్త్రీశక్తి ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, దీపం–2 పథకం కింద మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని చెప్పారు. అన్నదాత సుఖీభవ కింద





రైతులకు ఎకరాకు రూ.20 వేలు, మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో రూ.20 వేలు, ఆటో సేవలో పథకం కింద ఆటో డ్రైవర్లకు రూ.15 వేల ఆర్థిక సాయం అందిస్తున్నామని వివరించారు. పేదల కోసం అన్నా క్యాంటీన్లను పునఃప్రారంభించి రూ.5కే నాణ్యమైన భోజనం అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మెగా డీఎస్సీ నిర్వహించి 16 వేల మందికి ఉద్యోగాలు కల్పించామని, రైతుల ప్రయోజనాల కోసం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేసి భూముల రీసర్వే అనంతరం రాజ ముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు అందజేస్తున్నామని చెప్పారు.

**వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్**

విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక కృషితో ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతోందని, యువతకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ప్రశాంతి రెడ్డి తెలిపారు. సమీపంలో బీపీసీఎల్ సంస్థ కార్యకలాపాలు ప్రారంభమయ్యాయని, కోవూరు నియోజకవర్గంలో మూడు దశాబ్దాలుగా నిలిచిపోయిన కిసాన్ సెజ్‌లో మళ్లీ కదలిక తీసుకొచ్చామని చెప్పారు. ఇప్పటికే దాదాపు రూ.10 వేల కోట్ల పెట్టుబడులకు కంపెనీలు ముందుకొచ్చాయని, స్థానిక యువత ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇక్కడే ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యువతకు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్య శిక్షణ అందించేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను కూడా ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఇంటింటికీ వెళ్లే కార్యక్రమంలో ప్రభుత్వం చేసిన పనులను వివరించడంతో పాటు ప్రజల సమస్యలను కూడా తెలుసుకుని త్వరితగతిన పరిష్కరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారని ఎమ్మెల్యే తెలిపారు.

**అన్నారెడ్డిపాళెం అభివృద్ధి పనులు**

అన్నారెడ్డిపాళెం పంచాయతీలో గత రెండేళ్లలో రూ.1 కోటి 64 లక్షల 61 వేల వ్యయంతో అభివృద్ధి, సంక్షేమ పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ఇరిగేషన్ శాఖ ద్వారా కాలువ పూడికతీత, ఈస్ట్రన్ ఛానెల్ శ్లాబ్ కల్వర్టు నిర్మాణం, పంచాయతీరాజ్ శాఖ ద్వారా సీసీ రోడ్లు, విద్యుత్తు శాఖ ద్వారా ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్తు స్తంభాలు, లైన్ల అభివృద్ధి, ఉచిత సోలార్ రూఫ్‌టాప్‌లు, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ ద్వారా తాగునీటి సదుపాయాలు, సైడ్ కాలువల నిర్మాణం, సీఎంఆర్‌ఎఫ్ ద్వారా పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించినట్లు వివరించారు. ఈ సందర్భంగా గ్రామంలో సీసీ డ్రెయిన్లు నిర్మించాలని పలువురు కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఆ పనులను త్వరలోనే చేపడతామని హామీ ఇచ్చారు.

గ్రామ ప్రజలు అందించిన ఇతర వినతులను కూడా దశలవారీగా పరిష్కరిస్తామని, ఈసారి పెండింగ్‌లో ఉన్న పనుల న్నీ పూర్తి చేసిన తర్వాతే మళ్లీ గ్రామానికి వస్తానని ప్రజలకు మాటిచ్చారు. కూటమి ప్రభుత్వం రెండేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లాలని, అదే సమ యంలో ప్రజల సమస్యలను గుర్తించి తన దృష్టికి తీసుకు రావాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖ అధికారులు, టీడీపీ మండలం అధ్యక్షులు ఏటూరు హరి రెడ్డి, టీడీపీ నేతలు, బెజవాడ గోవర్ధన్ రెడ్డి, బెజవాడ వంశీ కృష్ణ రెడ్డి, చెముకుల శ్రీనివాస్‌లు, సత్యం రెడ్డి, బాషా యూత్ ఫౌండేషన్ చైర్మెన్ వనమాల జనార్ధన్ రావు స్థానిక నాయకులు. కూటమి నాయకులు తదితరులు ఉన్నారు.

# పరిశ్రమల ఏర్పాటుతో నిరుద్యోగ యువతకు ఊరట

## - త్వరలో వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు - ఇంటింటి ప్రచారంలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

**కొడవలూరు, (రాజధాని వార్తలు):** కొడవలూరు మండలంలో ఏర్పాటవుతున్న పరిశ్రమలతో స్థానిక యువతకు ఊరట లభిస్తుందని కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి అన్నారు. ఉద్యోగాల కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సిన అవసరం ఉండదని, త్వరలో వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేసి పరిశ్రమలకు అవసరమైన నైపుణ్య శిక్షణ అందిస్తామని కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా మంగళవారం కొడవలూరు మండలం యల్లాయపాళెం పంచాయతీలో 'రెండేళ్ల నమ్మకం– అభివృద్ధి, సంక్షేమం' పేరుతో నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిజన కాలనీలో రూ.60 లక్షలతో నిర్మించిన బీటీ రోడ్డు, సీసీ రోడ్డు, రూ.10 లక్షలతో నిర్మించిన సీసీ డ్రెయిన్‌లను ప్రారంభించారు. అనంతరం స్థానిక ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఇంటింటి ప్రచార కార్యక్రమాల్లో స్థానిక నాయకులు ప్రజలతో కలిసి పాల్గొంటే చాలని, పుష్పగుచ్ఛాలు, పూలమాలలు, శాలువాలు, ఫ్లెక్సీలు వంటి ఆర్భాటాలకు దూరంగా ఉండాలని నాయకులకు సూచించారు. ప్రజల వద్దకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించడం ద్వారానే తనపై అభిమానాన్ని చాటుకోవాలని కోరారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పనితీరును వివరిస్తుంటే, ప్రజలే తమకు అందిన సంక్షేమం, జరిగిన మేలును చెప్పడం ఎంతో ఆనందంగా ఉం





దన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను దాదాపు పూర్తిగా అమలు చేశామని ఎమ్మెల్యే తెలిపారు. అవ్వా, తాతలకు నెలకు రూ.4 వేల పెన్షన్, తల్లికి వందనం పథకం కింద ప్రతి విద్యార్థికి రూ.15 వేల చొప్పున ఆర్థిక సాయం, స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, దీపం–2 కింద మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, అన్నదాత సుఖీభవ కింద రైతులకు ఎకరాకు రూ.20 వేల ఆర్థిక సాయం, మత్స్యకారుల సేవలో, ఆటో సేవలో పథకాల ద్వారా లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా ఆర్థిక సాయం అందజేస్తున్నామని తెలిపారు. పేదలకు అన్న క్యాంటీన్ల ద్వారా రూ.5కే నాణ్యమైన భోజనం అందిస్తున్నామని, భూ సమస్యలను పరిష్కరించి రైతులకు రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు అందిస్తున్నామని, అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్‌ఎఫ్) ద్వారా అండగా నిలుస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వంలో ఉద్యోగ నియామకాలు నిలిచిపోవడంతో నిరుద్యోగ యువత తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొందని, అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ నిర్వహించి 16 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశామని తెలిపారు. త్వరలో మరిన్ని ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కూడా చేపట్టనున్నట్లు ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావం ఉండే అవకాశాల నేపథ్యంలో రైతులకు అవసరమైన అవగాహన కల్పించి, సాగు, తాగునీటి అవసరాలకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని వివరించారు.

**యల్లాయపాళెంలో రూ.2.93 కోట్ల అభివృద్ధి, సంక్షేమం**

యల్లాయపాళెం పంచాయతీలో గత రెండేళ్లలో రూ.2.93 కోట్ల అభివృద్ధి, సంక్షేమ పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. 12 పేద కుటుంబాలకు సీఎంఆర్‌ఎఫ్ ద్వారా రూ.10.74 లక్షల ఆర్థిక సాయం అందించామని, ఇరిగేషన్ శాఖ ద్వారా రూ.65.70 లక్షలు, పంచాయతీరాజ్ శాఖ ద్వారా రూ.1.39 కోట్లు , విద్యుత్ శాఖ ద్వారా రూ.59.50 లక్షలు, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ ద్వారా రూ.9 లక్షలు, నుడా ద్వారా రూ.10 లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు.

**స్థానికంగానే ఉపాధి అవకాశాలు**

కొడవలూరు మండలంలో 30 ఏళ్లుగా నిలిచిపోయిన కిసాన్ సెజ్‌లో మళ్లీ పెట్టుబడులు వస్తున్నాయని, టాటా, బిర్లా వంటి ప్రముఖ సంస్థలు పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. అక్టోబర్‌లో బిర్లా సంస్థ కార్యకలాపాలు ప్రారంభించనున్నట్లు చెప్పారు. నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి చొరవతో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, త్వరలో వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ప్రారంభించి పరిశ్రమలకు అవసరమైన నైపుణ్య శిక్షణ అందిస్తామని తెలిపారు. దీంతో స్థానిక యువతకు తమ ప్రాంతంలోనే ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని చెప్పారు.

ఇంటింటి ప్రచారంలో నాయకులు ప్రజా సమస్యలను గుర్తించి తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే కోరారు. యల్లాయపాళెంలో సీసీ డ్రెయిన్ల అవసరాన్ని గుర్తించామని, వాటి నిర్మాణానికి త్వరలో చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లోవివిధ శాఖ అధికారులు, రాష్ట్ర టీడీపీ నేత జి వి ఎన్ శేఖర్ రెడ్డి, టీడీపీ అధ్యక్షులు నాపా వెంకటేశ్వర్లు నాయుడు. టీడీపీ నేతలు బూలోకం విజయ్ కుమార్.బద్ది పూడి సూర్య తదితరులు మహిళలు, ఉన్నారు.

# మంత్రులకు జర్నలిస్టు సంఘాల సత్కారం






**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** విశాఖపట్నంను సందర్శించిన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారథిలను లోకల్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్, ఆంధ్ర ప్రదేశ్ ఎంప్యానల్డ్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సత్కరించారు. ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పిఐబి) ఆధ్వర్యంలో విశాఖ నగరంలోని అంబిక బీచ్ గ్రాండ్ హోటల్లో ఏర్పాటు చేసిన మీడియా వర్క్ షాప్‌కు ముఖ్యఅతిథిగా హాజరైన సత్య కుమార్ యాదవ్ సన్మానించారు. అదేవిధంగా విజేఎఫ్ క్లబ్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశానికి హాజరైన కొలుసు పార్ధ సారధిని జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు సత్కరించింది. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, పెన్షన్లు, దాడుల నివారణకు కమిటీలు, రైల్వే పాసులు పునరుద్ధరణ తదితర సమస్యలను వారి దృష్టికి తీసుకొని వచ్చారు. దానిపై సానుకూలంగా స్పందించిన మంత్రులు ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో లోకల్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పి. సత్యనారాయణ, ఆంధ్రప్రదేశ్ ఎంప్యానల్డ్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ ప్రతినిధులు విజయ కుమారి, కె.తిరుమలేశ్వర్, అసోసియేషన్ ఆఫ్ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ ఫర్ ఇండియా జాతీయ కౌన్సిల్ సభ్యుడు మొల్లి కమల్ కుమార్, ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. రామచంద్రరావు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి కె.చంద్రమోహన్, ఎం శ్రీహరి, కడలి రాజేంద్రప్రసాద్, బి నారాయణరావు, పృద్విరాజు తదితరులు ఉన్నారు.

# వలసలకు చిరునామాగా ఉన్న రాష్ట్రం నేడు కార్పొరేట్ సంస్థలకు నిలయం

## - అల్లూరి సీతారామ రాజు ఎయిర్పోర్టు గెట్ వే ఆఫ్ గ్లోబల్ ఆంధ్ర - ఆగస్టు 1న ప్రధాని చేతుల మీదుగా 17,912 కోట్ల పనులకు శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు - పాత్రికేయుల సమావేశంలో రాష్ట్ర సమాచార శాఖామంత్రి కొలుసు పార్ధసారధి

**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** ఒకప్పుడు వలసలకు చిరునామాగా ఉన్న ఉత్తరాంధ్ర నేడు కార్పొరేట్ సంస్థలకు స్వాగజతం పలికే దిశగా మారిందని రాష్ట్ర సమాచార, గృహ నిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్ధసారధి తెలిపారు. ఎన్నాళ్లుగానో ఎదురు చూస్తున్న ఉత్తరాంధ్ర ప్రజల కలలు నిజమయ్యే వేళకు కౌంట్ డౌన్ ప్రారంభం అయ్యిందని అన్నారు. అల్లూరి సీతారామ రాజు ఎయిర్పోర్టు గెట్ వే ఆఫ్ గ్లోబల్ ఆంధ్రగా నిలుస్తుందని, కేవలం ప్రయాణీకులకె కాకుండా ఎగుమతుల రంగానికి ఊతమిస్తూ గ్లోబల్ ఎకానమీకి కేంద్రంగా నిలుస్తుందని పేర్కొన్నారు. మంత్రి బుధవారం విశాఖా ప్రెస్ క్లబ్‌లో పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే అత్యాధునిక గ్రీన్ ఫీల్డ్ ఎయిర్పోర్టు పర్యావరణ నిబంధనలను పాటిస్తూ స్థానిక సంస్కృతులకు అద్దం పట్టేలా ఎగిరే చేప ఆకారంలో భోగాపురం ఎయిర్పోర్టును తీర్చిదిద్దడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలను కలుపుతూ పర్యాటక హబ్‌గా, లాజిస్టిక్స్ హబ్‌గా మారడంతో ప్రత్యక్షంగానే కాకుండా పరోక్షంగా యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. ఎయిర్పోర్టుతో పాటు విమాన పరికరాల తయారీ, మరమ్మతులు జరిగేలా 500 ఎకరాల్లో ఏవియేషన్ హబ్, స్కిల్ డెవలప్మెంట్ కేంద్రం, ఎడ్యు సిటీ, ఎసిప్ తదితర ప్రాజెక్టులను కూడా ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఉత్తరాంధ్ర ప్రాంతంలో వచ్చే అరిశ్రమలకు అనువుగా ఉండేలా యువతకు అవసరమయ్యే నైపుణ్య శిక్షణలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. గత అయిదేళ్ల పాలనలో అభివృద్ధి 20 ఏళ్ల వెనక్కి వెళ్ళిందని, 3 రాజధానుల




పేరుతో ప్రజల్ని మోసం చేశారని, ఐ. టి సంస్థలు పారిపోయేలా చేశారని, ఎర్ర బుస్సు కూడా రాని భోగాపురంకు ఎయిర్పోర్టు ఏంటని ఎద్దేవా చేశారని, భూ సమస్యలు అరిష్కరించలేదని ఋషి కొండను బోడి గుండును చేసి ప్రజా ధనాన్ని వృధా చేశారని విమర్శించారు. విశాఖకు గూగుల్ డాటా సెంటర్‌ను తామే తెచ్చామని ప్రగల్భాలు పలుకుతున్నారని, తెస్తే పనులు ఎందుకు ప్రారంభించలేదో సమాధానం చెప్పాలని అన్నారు. అనుభవం కలిగిన పాలకుడు ఉంటే రాష్ట్రం ఎలా అభివృద్ధి చెందుతుందో చేసి చూపించారని తెలిపారు. ఆగస్టు 1న ప్రధాని చేతుల మీదుగా రూ. 17,912 కోట్ల విలువైన పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు జరుగుతున్నాయని తెలిపారు. ఎయిర్పోర్టు ప్రారంభోత్సవ వేడుకలను ఉత్తరాంధ్ర వాసులేకకుండా ఆంధ్ర ప్రదేశ్ ప్రజలంతా వేడుక చేసుకునే అంశమని, ఇది రాష్ట్ర ప్రజలందరి విజయమని పేర్కొన్నారు. ఈ ప్రెస్ మీట్‌లో ఎయిర్పోర్టు మీడియా సమన్వయ కమిటీ సభ్యులు వెన్న శ్రీరామమూర్తి, డి.ఎస్. వర్మ తదితరులు పాల్గొన్నారు.

# డాబా స్లాబ్ కూలి మహిళ మృతి

**- భర్త, కుమారుడికి తీవ్ర గాయాలు - క్షత గాత్రులను పరామర్శించిన ఎమ్మెల్యే ఆనందరావు - బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి : బహుజన్ సమాజ్ పార్టీ**






**అమలాపురం, (రాజధాని వార్తలు):** భారీ వర్షానికి, వేగంగా వీచిన ఈదురు గాలులకు ఓ ఇంటి డాబా స్లాబు ఊడి పడిన ఘటనలో ఒక మహిళ మృతి చెందగా ఇరువురు గాయపడ్డారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం మండలం చల్లపల్లి ఊరపేటలో మంగళవారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షం, వేగంగా వీచిన ఈదురు గాలుల కారణంగా ఓ ఇంటి డాబా స్లాబ్ కూలిన ఘటనలో కొల్లు సత్యవతి (52) మృతి చెందారు. ఈ ప్రమాదంలో ఆమె భర్త కొల్లు సత్యనారాయణ, కుమారుడు నాని బాబు తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. మంగళవారం తెల్లవారుజామున వారంతా నిద్రిస్తున్న సమయంలో ఈ దుర్ఘటన జరగగా స్థానికులు సిమెంట్ స్లాబ్ పెచ్చుల మధ్య ఉన్న తండ్రి కొడుకులను రక్షించి తీవ్రంగా గాయపడిన వారిని స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలతో సత్యవతి అప్పటికే మృతి చెందినట్లు స్థానికులు గుర్తించారు.

**ఎమ్మెల్యే ఆనందరావు పరామర్శ**

ప్రమాదవశాత్తు ఇంటి స్లాబ్ కూలిన సంఘటనలో గాయపడ్డ క్షతగాత్రులను అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పరామర్శించారు. మంగళవారం కిమ్స్ హాస్పటల్లో చికిత్స పొందుతున్న కొల్లు సత్యనారాయణ, నానిలను పరామర్శించి ధైర్యం చెప్పారు. మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే కిమ్స్ వైద్యులకు సూచించారు.

ప్రమాదంలో మృతి చెందిన కొల్లు సత్యవతి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయాన్ని అందిం చేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఆయన వెంట తాసిల్దార్లు వి.ఎస్ దివాకర్, పి అశోక్ కుమార్ ఉన్నారు. ఈ ఘటన విషయం తెలుసుకున్న బహుజన్ సమాజ్ పార్టీ అమలా పురం నియోజకవర్గ ఇన్‌చార్జి పొలమూరి మోహన్ బాబు సంఘ టన స్థలానికి చేరుకుని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్పు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 1996 తుఫాను అనంతరం 1997లో పేదలకు పక్కా ఇళ్లు నిర్మించే కార్యక్రమంలో భాగంగా "బెల్జియం "దేశానికి చెందిన కారి తాస్ ఆఫ్ ఇండియా "మరియు రోమన్ క్యాథలిక్ (ఆర్ సి ఎం) ఏలూరు మేత్రాసనం సోషల్ సర్వీస్ సెంటర్ ఆధ్వర్యంలో ఊరపేటలో కొంతమందికి పక్కా ఇళ్లు నిర్మించారని తెలిపారు. దాదాపు 29 సంవత్సరాల తర్వాత ఆ ఇళ్లలో ఒకటి కూలిపోవడం అత్యంత విషాదకరమని అన్నారు. అలాగే మృతురాలి కుటుంబానికి తగిన ఆర్థిక సహాయం అందించడంతో పాటు, గాయపడిన వారికి మెరుగైన వైద్య చికిత్సను ప్రభుత్వమే కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# "పేదలందరికీ ఇళ్లు"పై వారంలోపు నివేదికలివ్వాలి

**- సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే సూచన**



**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** పేదలందరికీ ఇళ్ళు పథకంపై వారం రోజులకల్లా పూర్తి నివేదిక సమర్పించాలని అధికారులను ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు "పేదలందరికీ ఇళ్ళు" పథకంపై పెద్దాపురం రెవెన్యూ డివిజన్ పరిధిలోని అధికారులకు ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. పెద్దాపురం ఆర్డీవో కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో రెవెన్యూ, హౌసింగ్ శాఖ అధికారులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు "పేదలందరికీ ఇల్లు" పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయడంపై ఎమ్మెల్యే అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. పథకం అమలులో ఎదురవుతున్న సమస్యలు, లబ్ధిదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ అంశాలపై వారం రోజులలోపు పూర్తి నివేదిక సమర్పించాలని సంబంధిత అధికా రులను ఎమ్మెల్యే ఆదేశించారు. అలాగే పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు సంయుక్తంగా లబ్ధిదారులతో సమావేశాలు నిర్వహించి, వారి అభిప్రాయాలు, సమస్యలు, లోటుపాట్లను నమోదు చేసి నివేదిక అందజేయాలని సూచించారు. ఈ సమావేశంలో పెద్దాపురం డివిజన్ రెవెన్యూ అధికారి పి.కృష్ణమూర్తి, తహసీల్దార్లు శ్రీనివాసరావు, కె చంద్ర శేఖర రెడ్డి, ఎంపీడీవోలు కెవి సూర్యనారాయణ, కె హిమ మహేశ్వరి, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజా సూరిబాబు రాజు, నాయకులు నూనె రామారావు, మొయిళ్ల కృష్ణమూర్తి, ముసిరెడ్డి శ్రీరాములు, రేలంగి వెంకటరావు, హౌసింగ్ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# భక్తులందరిపై అంకమ్మ తల్లి ఆశీస్సులు ఉండాలి

**- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**



**విడవలూరు, (రాజధాని వార్తలు):** భక్తుల పాలిట కొంగుబంగారంగా, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా ప్రజల విశ్వాసం పొందిన శ్రీ అంకమ్మ తల్లి కరుణాకటాక్షాలు, ఆశీస్సులు మెండుగా ప్రతి ఒక్కరిపై ఉండాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ప్రార్థించారు. విడవలూరు గ్రామంలోని శ్రీ అంకమ్మ దేవాలయంలో జులై 26 నుంచి 30 వరకు నిర్వహిస్తున్న అమ్మవారి తిరునాళ్ల మహోత్సవాల్లో భాగంగా మంగళవారం జరిగిన పరుపు పళ్లెములు కార్యక్రమానికి కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉదయం నిర్వహించిన ప్రత్యేక అభిషేకంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తుల పాలిట కొంగుబంగారంగా, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా, పిలిస్తే పలికే దైవంగా ప్రజల విశ్వాసాన్ని పొందిన శ్రీ అంకమ్మ తల్లి అనుగ్రహం భక్తులందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు. శ్రీ అంకమ్మ అమ్మవారి తిరునాళ్ల మహోత్సవాలు ఈ నెల 30వ తేదీ గురువారం జరిగే పారువేట కార్యక్రమంతో వైభవంగా ముగియనున్నాయి. ఈ కార్యక్రమంలో టీడీపీ అధ్యక్షులు ఏటూరు హరి రెడ్డి, టీడీపీ నేతలు బెజవాడ గోవర్ధన్ రెడ్డి, బెజవాడ వంశీ, చెముకుల శ్రీనివాసులు, సత్యవోలు సత్యం రెడ్డి, బాషా యూత్ ఫౌండేషన్ చైర్మెన్ వనమాల జనార్ధన్ రావు, కటారి సుబ్రహ్మణ్యం, మాజీ సర్పంచ్ సమాధి శ్రీనివాసులు, స్థానిక పూజారి కొర్ణగిరి స్వామి, తదితరులు స్థానిక భక్తులు, మహిళలు ఉన్నారు.

# జీవన ఎరువులతో రైతుకు లాభం : ఏవో మురళీధర్




**సామర్లకోట, (రాజధాని వార్తలు):** సామర్లకోట పట్టణంలోని మదుగులమ్మ అమ్మవారి ఆలయం వద్ద మంగళవారం "పొలం పిలుస్తోంది" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీ వంగపండు మురళీ ధర్ పాల్గొని రైతులకు జీవన ఎరువుల వినియోగం, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, ఈ-పంట నమోదు ఫార్మర్ ఈకెవైసీ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవన ఎరువులైన అజోస్పిరిల్లం, పీఎస్‌బీ, కేఆర్‌బీలను సూచించిన మోతాదులో పశువుల ఎరువుతో కలిపి వినియోగించడం ద్వారా పంటలకు అవసరమైన నత్రజని, భాస్వరం, పొటాషియం అందుబాటులోకి వచ్చి రసాయన ఎరువుల వినియోగం తగ్గుతుందని తెలిపారు. జీవన ఎరువులను రసాయన ఎరువులు లేదా పురుగుమందులతో కలపరాదని, వాటిని పొలంలో వేసిన అనంతరం కనీసం వారం రోజుల వరకు రసాయన ఎరువులు, పురుగుమందులు వాడకూడదని రైతులకు సూచించారు. వరి పంటకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనలో నమోదు చేసుకునేందుకు 2026 ఆగస్టు 15 చివరి తేదీ అని తెలిపారు. వరి పంటకు ఎకరానికి రూ.760 ప్రీమియం చెల్లించాల్సి ఉంటుందని, కరువు, అధిక వర్షాలు, తుఫానులు, వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే పంట నష్టాలకు బీమా ద్వారా ఆర్థిక రక్షణ లభిస్తుందని వివరించారు. పంట రుణం తీసుకున్న రైతులు సంబంధిత బ్యాంకులు లేదా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా, రుణం తీసుకోని రైతులు కామన్ సర్వీస్ సెంటర్ లేదా నేషనల్ క్రాప్ ఇన్సూ రెన్స్ పోర్టల్ ద్వారా బీమా నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షులు కంటే జగదీష్ మోహన్ బాబు, వల్లూరి శివశంకర్ (దొరబాబు), వ్యవసాయ విస్తరణ అధికారులు కమల, రూప, వివిఏలు రమణ, అభిషేక్, భవిత, ఎంపీఇఓలు సుజాత, శేఖర్, రైతులు పాలకుర్తి రామకృష్ణ, యార్లగడ్డ బాపినీడు, మట్లపర్తి శ్రీను, ముత్యాల వెంకట చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# డిసిసిబి చైర్మన్‌చే అమరావతి ఛాంపియన్‌షిప్ పోటీలు ప్రారంభం



**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** పెద్దాపురం మహారాణి కళాశాల ప్రాంగణంలో "అమరావతి ఛాంపియన్‌షిప్-2026"లో భాగంగా పెద్దాపురం డివిజన్‌లో నియోజకవర్గం స్థాయి క్రీడా పోటీలను మంగళవారం డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) ఘనంగా ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొం దించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ పోటీల్లో 17 నుంచి 23 సంవత్సరాల మధ్య వయస్సు గల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజు క్రీడా జ్యోతిని వెలిగించి, క్రీడాకారులతో పరిచయం చేసుకుని పోటీలను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా తుమ్మల రామస్వామి మాట్లాడుతూ, యువత జీవితంలో విద్యతో పాటు క్రీడలు కూడా సమాన ప్రాధాన్యత కలిగి ఉన్నాయన్నారు. క్రీడలు శారీరక దృఢత్వాన్ని మాత్రమే కాకుండా మానసిక ధైర్యం, క్రమశిక్షణ, సమయపాలన, నాయకత్వ లక్షణాలు, జట్టుగా పనిచేసే సామర్థ్యాన్ని పెంపొందిస్తాయన్నారు. ప్రతి విద్యార్థి క్రీడా స్ఫూర్తితో పోటీల్లో పాల్గొని గెలుపు-ఓటములను సమానంగా స్వీకరించాలని సూచిం చారు. అమరావతి ఛాంపియన్‌షిప్ వంటి క్రీడా పోటీలు గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలకు తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడా రం గానికి అందిస్తున్న ప్రోత్సాహాన్ని యువత సద్వినియోగం చేసుకుని తమ ప్రతిభను నిరూపించుకో వాలని ఆకాంక్షించారు. అనంతరం పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసి, వారి భవిష్యత్తు విజయవంతంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అమరావతి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ ఛాంపియన్షిప్ డిఎస్డిఓ సతీష్ కుమార్, పెద్దాపురం నియోజకవర్గ పోర్షన్ గేమ్స్ ఇంచార్జ్ కే సుబ్రహ్మణ్యేశ్వరరావు, పెద్దాపురం డివైఓ ప్రభాకర్ శర్మ, పాఠశాలలో పనిచేసిన వ్యాయామఉపాధ్యాయులు క్రీడాశాఖ అధికారులు, విద్యాశాఖ అధికారులు, కళాశాల యాజమాన్యం, అధ్యాప కులు, ప్రజాప్రతినిధులు, వివిధ మండలాల నుంచి వచ్చిన క్రీడాకారులు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వాహనం ఢీకొని ఇద్దరు యువకులకు గాయాలు




**కరప, (రాజధాని వార్తలు):** రామచంద్రపురం నుంచి కాకినాడకు వెళ్లే ప్రధాన రహదారిపై మంగళవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో స్కూటీపై ప్రయాణిస్తున్న ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు.

స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రామచంద్ర పురం నుంచి కాకినాడ వైపు స్కూటీపై వెళ్తున్న ఇద్దరు యువకులను కరప మండలం కొరుపల్లి గోదాం రోడ్డు సమీపంలో గుర్తు తెలియని వాహనం వెనుక నుంచి ఢీకొట్టింది. అనంతరం ఆ వాహనం అక్కడ ఆగకుండా పరారైంది. ఈ ఘటనను గమనిం చిన జనసేన మండల అధ్యక్షుడు బండారి మురళి వెంటనే కరప పోలీసులకు సమాచారం అందించారు. అనంతరం స్థాని కుల సహకారంతో 108 అంబులెన్స్ ద్వారా క్షతగాత్రులను చికిత్స నిమిత్తం కాకినాడ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కరప ఎస్సై తోట సునీత కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి కారణమైన వాహనం, డ్రైవర్‌ను గుర్తించే పనిలో పోలీసులు ఉన్నారు.

# రైతు విజ్ఞాన యాత్ర





**విడవలూరు /కొడవలూరు, (రాజధాని వార్తలు):** ఆత్మ సారథ్యంలో కోవూరు ఏడిఏ అనిత రైతులకు విజ్ఞాన యాత్ర కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు విడవలూరు మండలంలోని వీరారెడ్డి పాలెంలో మాచవరం మనోహర్ పొలంలో వేసినటువంటి డ్రాగన్ ఫ్రూట్ పొలాన్ని సందర్శించి తర్వాత రైతులకు ఊటుకూరు గ్రామంలో కొమర వెంకయ్య పొలంలోని వేరుశనగ పంటను పరిశీలించి దానిలో అమర్చిన లింగాకర్షణ బుట్టలు, సోలార్ ట్రాప్ మరియు జిగురు రంగు అట్టల యొక్క ఉపయోగాన్ని గురించి తెలుసుకోవడం జరిగినది. తరువాత విడవలూరు గ్రామంలో దేవేళ్ల శ్రీనివాసులు రెడ్డి పొలంలో వేసినటువంటి వరిలోని వివిధ రకాల ను పరిశీలించి వాటి యొక్క గుణగణాలు గురించి రైతులకు వివరించడం జరిగినది. తదుపరి కొడవలూరు మండలంలోని గండవరం గ్రామంలో విష్ణు యొక్క పొలంలో ఏర్పాటు చేసిన గానుగను మరియు సోలార్ డ్రైయర్ రైతులు పరిశీలించడం జరిగినది. పాల్గొన్నవారు ఎంఈఓ సిహెచ్ఎస్ లక్ష్మీ, ప్రవీణ్, చెంచులక్ష్మి, తమిమ్, ప్రసాద్, సుభాషిని, విష్ణు ప్రియ, స్థానిక రైతులు తదితరులు ఉన్నారు. కోవూరు, కొడవలూరు రైతులకు విజ్ఞాన యాత్ర ద్వారా వ్యవసాయ సాంకేతిక యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. రైతులు హర్షం వ్యక్తం చేసారు.

# సంపాదకీయం

## బీజేపీలో ఎంత కలవరాన్ని సృష్టించిందో!

'నేటి యువతరం తప్పుదారి పట్టలేదు. దిశానిర్దేశం లేకుండా వారు వ్యవహరించడంలేదు. వారితో చర్చించాలి కానీ వారిని నియంత్రించకూడదు. నిబంధనల్ని కాదు, కారణాల్ని వారు అడుగుతారు. వివరణలు కోరతారు. జిజ్ఞాస వారి లక్షణం. తిరుగుబాటు వారి స్వభావం'.. ఈ మాటలన్నది ఏ కమ్యూనిస్టు నాయకుడో కాదు, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ అధినేత మోహన్ భాగవత్. జూలై 24న అంబేడ్కర్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో జరిగిన విశ్వ మాంగల్య సభలో ఆయన ఆ మాటలు అంటున్న సమయంలో.. అక్కడికి ఒక కిలో మీటర్ దూరంలో, జంతర్ మంతర్ వద్ద దెబ్బతిన్న యువ సమూహం ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తోంది. సరిగ్గా 24 గంటల అనంతరం కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేశారు. 'ఆలస్యమైనా చివరకు మంచి పనిచేశారు..' అని 92 ఏళ్ల మురళీమనోహర్ జోషీ వ్యాఖ్యానించారు. భాగవత్ ప్రకటన చేయడానికి ఒక రోజు ముందే, విద్యార్థులపై లాఠీచార్జి దారుణమని ఆ కురు వృద్ధుడు వ్యాఖ్యానించారు. పరీక్షా వ్యవస్థపై విద్యార్థుల ఆందోళన న్యాయ సమ్మతమేనని కూడా జోషీ సమర్థించారు. ఈ పరిణామాలను నిశితంగా పరిశీలిస్తే యువత నుంచి వచ్చిన ఒత్తిడి మాత్రమే కాదు, బీజేపీ, సంఘ్‌లో అంతర్గత శక్తుల నుంచి వచ్చిన ఒత్తిడి కూడా ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు కారణమైనట్లు తెలుస్తోంది. జంతర్ మంతర్ వద్ద జరిగిన కాక్రోచ్ జనతా పార్టీ నిరసన ప్రదర్శన తీవ్రత ఆలస్యంగానైనా బీజేపీలో ఎంత అంతర్గత కలవరాన్ని సృష్టించిందో కూడా అర్థమవుతోంది. తన ఆమరణ నిరాహార దీక్ష ద్వారా కాక్రోచ్ జనతా పార్టీ నిరసనకు బలం చేకూర్చిన లద్దాఖ్ విద్యావేత్త, పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ ఒకప్పుడు మోదీ సమర్థకుడు. ఆర్టికల్ 370 రద్దు చేసి, లద్దాఖ్‌ను జమ్మూ-కశ్మీర్ నుంచి వేరు చేసినప్పుడు ఆయన హర్షాతిరేకంతో ఉప్పొంగిపోయారు. లద్దాఖ్‌ను ఆరవ షెడ్యూల్‌లో చేరుస్తామని బీజేపీ హామీ ఇచ్చినప్పుడు ఆయన బీజేపీకి అనుకూలంగా ఎన్నికల్లో ప్రచారం చేశారు. రాహుల్‌గాంధీ భారత జోడో యాత్రలో పాల్గొనేందుకు వచ్చిన ఆహ్వానాన్ని కూడా వాంగ్‌చుక్ తిరస్కరించారు. అలాంటి వ్యక్తిని బీజేపీ వ్యతిరేకంగా మార్చుకుంది. ఆయనే కాదు, జంతర్ మంతర్‌కు వచ్చిన యువతీ యువకుల్లో ఒకప్పుడు మోదీని, బీజేపీని అభిమానించి తర్వాత వ్యతిరేకంగా మారిన వారెందరో ఉన్నారు. 'నేను కూడా నా తల్లిదండ్రులతో కలిసి మోదీకి ఓటు వేశాను. ఢిల్లీలో జంతర్ మంతర్ ప్రదర్శనకు వస్తుంటే వారు ఏ మాత్రం అభ్యంతరం చెప్పలేదు' అని ఒక యువతి చెప్పింది. అనేకమంది కేంద్ర మంత్రులు, ఎంపీల ఇళ్లలో కూడా వారి పిల్లలు సీజేపీ ప్రదర్శనకు సంఘీభావం ప్రకటించారని బీజేపీ నేతలే అంటున్నారు. జంతర్ మంతర్ ప్రదర్శనలో పంజాబ్, ముంబై, హరియాణా, తెలంగాణతో పాటు అనేక రాష్ట్రాల నుంచి ఇంజనీర్లు, ఫ్యాషన్ డిజైనర్లు, ఎంబీఏ, లా విద్యార్థులు, రైతు కుటుంబాల పిల్లలు అనేకమంది కనపడ్డారు. లూజ్ జీన్స్, టీషర్టులు, రకరకాల వస్త్రధారణ, నెత్తికి చుట్టుకున్న బ్యాండ్లతో ఉన్న వీరిని ఏ రాజకీయ పార్టీతోనూ అంటగట్టలేము. ఈ విద్యార్థులే ఇవాళ పార్లమెంటు అజెండాను నిర్ణయిస్తున్నారంటే ఆశ్చర్యం కలుగుతోంది. పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ప్రారంభమయిన తర్వాత ఏడు రోజులకు మొదటిసారి మంగళవారం మధ్యాహ్నం నుంచి లోక్‌సభ సజావుగా సాగింది. అందుకు కారకులు విద్యార్థులే. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడానికే కాదు, పరీక్షల్లో అక్రమాలను నిరోధించేందుకు ప్రభుత్వం ఆగమేఘాలపై బిల్లు తేవడానికి, ప్రధానమంత్రి రాత్రి పొద్దుపోయిన తర్వాత ఈ బిల్లు గురించి ప్రకటించడానికి, ప్రతిపక్షాలు కూడా చివరకు చర్చకు సిద్ధపడడానికి వారే కారకులు. స్మృతి ఇరానీ నుంచి ధర్మేంద్ర ప్రధాన్ వరకు మోదీ హయాంలో నలుగురు విద్యామంత్రులు మారారు. ప్రతి విద్యామంత్రి హయాంలో ఏదో ఒక వివాదం ఉంటూనే వచ్చింది. కానీ విద్యార్థుల ఒత్తిడి మేరకు రాజీనామా చేయక తప్పని పరిస్థితి ఒక్క ధర్మేంద్ర ప్రధాన్‌కే ఏర్పడింది. రాజీనామా చేసిన తర్వాత పార్లమెంటు ఆవరణలో ధర్మేంద్ర అడుగుపెడితే బీజేపీ ఎంపీలు ఆయనకు జిందాబాద్ అంటూ ఘనస్వాగతం పలికారు. కిరీటం తొడిగారు. దేనికి? ఎవరి ఆదేశాలతో ఎందుకు సన్మానం చేశారు? కింద పడ్డా తమదే పై చేయి అని చెప్పుకునేందుకే ఆ పని చేసినట్లు స్పష్టమవుతోంది. దానివల్ల నష్టం ఎవరికి? వారికే కాదూ! నెల రోజులకు పైగా శాంతియుతంగా నిరసన ప్రదర్శన చేస్తూ పరీక్షా పత్రాల లీక్‌కు విద్యామంత్రి నైతిక బాధ్యత వహించాలని కోరిన యువతీ యువకులతో దేశవ్యాప్తంగా ఎంతోమంది కనెక్టయ్యారు. పార్లమెంటుకు ఊరేగింపుగా వెళ్లి లాఠీచార్జిలకు తలలు పగిలి, పెల్లెట్ల ముక్కలు ఆ యువజనుల శరీరాల్లోకి చొచ్చుకుపోయినప్పుడు అనేకమంది తీవ్ర ఆవేదనకు గురయ్యారు. సీజేపీలో ఉన్నవారే సంఘ వ్యతిరేక శక్తులైతే, వారి ప్రతినిధులతో కేంద్రమంత్రులు మూడు దఫాలు ఎందుకు చర్చలు జరిపారు? విద్యావ్యవస్థలో సంస్కరణలపై వారితో కూడా చర్చిస్తామని ఎందుకు వాగ్దానం చేశారు? నిజానికి ప్రతి ఉద్యమంలోనూ ఎంతో కొంత హింసాకాండ, విధ్వంసం జరుగుతూనే ఉన్నది. జయప్రకాశ్ నారాయణ్ నిర్వహించిన సంపూర్ణ క్రాంతి ఉద్యమంలో కూడా డైనమైట్లతో రైల్వే వంతెనలు పేల్చివేసేందుకు కుట్ర జరిగిందని ఆరోపణలు వచ్చాయి. రిజర్వేషన్ వ్యతిరేక ఉద్యమ సమయంలో కూడా హింసాకాండ చెలరేగింది. చాలాసార్లు పోలీసుల దమనకాండ జరిగిన తర్వాత దాన్ని సమర్థించుకునేందుకు ఈ సంఘ వ్యతిరేకుల కోణం ముందుకు వస్తుంది. అంతమాత్రాన మొత్తం ఉద్యమానికి విశ్వసనీయత లేకుండాపోదు.

## డీఎస్సీ నియామకాలలో జరిగిన అక్రమాలకు లోకేష్ రాజీనామా చేయాలి




**అమలాపురం, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ డీఎస్సీ నియామకాల్లో జరిగిన అక్రమాలను నిరసిస్తూ వైయస్ఆర్సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు జిల్లా వైయస్ఆర్సీపీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి నాయకత్వంలో వైయస్ ఆర్సీపీ విద్యార్థి, యువజన విభాగం ఆధ్వర్యంలో మంగళవారం అమలాపురంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అమలాపురంలోని నల్ల వంతెన వద్ద వంటేద్దు వెంకన్న నాయుడు కాంప్లెక్స్ నుండి కలెక్టరేట్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. కేంద్రంలో నీట్ పేపర్ లీక్ కావడంతో లక్షలాది మంది విద్యార్థులు నిరసన చేపట్టగా కేంద్ర ప్రభుత్వం సిబిఐ విచారణకు ఆదేశించిందని కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేశారని అన్నారు. రాష్ట్రంలో డీఎస్సీ పేపర్ లీక్ కావటం, స్పోర్ట్స్ కోటలో అవకతవకలు జరగడం, టాప్ ర్యాంక్ సాధించిన వారిని జాబితాలో లాస్టున ఉంచడంతో అర్హులకు అన్యాయం జరిగిందని దీనిపై విచారణ చేపట్టాలని విద్యా శాఖ మంత్రి లోకేష్ రాజీనామా చేయాలని జగ్గిరెడ్డి డిమాండ్ చేశారు. ఫీజు రియంబర్స్మెంట్, నిరుద్యోగ భృతి, వసతి దీవెన చెల్లించకుండా చంద్రబాబు ప్రభుత్వం యువతను, విద్యార్థులను మోసం చేస్తుందని జగ్గిరెడ్డి మండిపడ్డారు. అమలాపురం మాజీ ఎంపీ అనురాధ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ డీఎస్సీ నియామకాల్లో జరిగిన అక్రమాల వల్ల వేలాది మంది నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. ఇటీవల నీట్ పరీక్షల నిర్వహణలో జరిగిన లోపాలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసిన విషయాన్ని ప్రస్తావిస్తూ ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన డీఎస్సీ అక్రమాలకు నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు, నిరుద్యోగుల హక్కుల కోసం వైయస్ఆర్సీపీ ఎల్లప్పుడూ పోరాడుతుందని అనురాధ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు తోట త్రిమూర్తులు, కుడుపూడి సూర్యనారాయణ రావు, బొమ్మి ఇజ్రాయిల్, జెడ్పీ చైర్మన్ విప్పర్తి వేణు గోపాలరావు, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు జక్కంపూడి రాజా, మాజీ ఎమ్మెల్యే పొన్నాడ సతీష్, జిల్లా యువజన విభాగ అధ్యక్షులు పిల్లి సూర్యప్ర కాశ్, అసెంబ్లీ కో-ఆర్డినేటర్లు గన్నవరపు శ్రీనివాసరావు, పాముల రాజేశ్వరి, పినిపే శ్రీకాంత్, కటకం శెట్టి ఆదిత్య, పెన్మెత్స చిట్టిరాజు, పితాని బాలకృష్ణ, జున్నూరి బాబీ, చెల్లుబోయిన శ్రీనివాసరావు, వంటెద్దు వెంకన్నాయుడు, దంగేటి రాంబాబు, కుడిపూడి బాబు, భరత్, సలాది సతీష్, దంతులూరి రోహిత్ వర్మ, మిండుగుదిటి శిరీష్, ములపర్తి శ్రీను, జిల్లెల రమేష్, దొమ్మేటి సత్యమోహన్, దూడల ఫణి, విత్తనాల మూర్తి, దొంగ బాలాజీ, బడుగు మోహన్, కేత భానుతేజ, బల్ల శ్యామ్, కల్వకొలను ఉమా, సంసాని నాని, కొనుకు బాపూజీ, పందిరి శ్రీహరి, కొనుకు గౌతమి, బర్రె సీతారత్నం, సత్యం కాపు, అంబికా శ్రీను, విద్యార్థులు, యువత, వైయస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఒత్తిడిని అధిగమించేందుకు ఆధ్యాత్మిక చింతన, ధ్యానమే ఏకైక మార్గం

**- కోనసీమ టూరిజం సర్క్యూట్ కు నిధులు సాధిస్తాం - దైనందిన జీవితంలో యోగా, ధ్యానం భాగం కావాలి : మంత్రి కందుల దుర్గేష్ - రాజవరంలోని శ్రీ వశిష్ట గౌతమి పిరమిడ్ ధ్యాన మహాక్షేత్రంలో జరిగిన గురుపౌర్ణమి సంబరాల్లో పాల్గొన్న మంత్రి కందుల**





**అమలాపురం, (రాజధాని వార్తలు):** దైనందిన జీవితంలో ఎదురయ్యే మానసిక ఒత్తిళ్లను జయించేందుకు, ప్రశాంతతను పొందేందుకు యోగా, ధ్యానాలు ఎంతో కీలకమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు. డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ కొత్తపేట నియోజకవర్గ పరిధిలోని ఆత్రేయ పురం మండలం రాజవరం (పేరవరం) శ్రీ వశిష్ట గౌతమి పిరమిడ్ ధ్యాన మహాక్షేత్రాన్ని మంగళవారం మంత్రి దుర్గేష్ సందర్శించారు. ఈ సందర్భంగా వశిష్ట గౌతమి పిరమిడ్ స్పిరుచ్యువల్ ట్రస్ట్ నందు పరమహంస యోగానందుల వారి 'శ్రీ యోగదా సత్సంగ సొసైటీ ఆఫ్ ఇండియా' ఆధ్వర్యంలో నిర్వహించిన గురు పౌర్ణమి మహోత్సవాల్లో మంత్రి దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చిన్నతనం నుంచే ధ్యానంపై దృష్టి సారిస్తే ఏ రంగంలోనైనా ప్రతిభ కనబరిచి, ఉన్నతమైన నాయకులుగా ఎదిగే అవకాశం ఉంటుందన్నారు. భారతీయ సంస్కృతీ సాంప్రదాయాలలో తరతరాలుగా వస్తున్న యోగా,ధ్యాన విద్యలను పునరుద్ధరించడం ద్వారా లోక కళ్యాణం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ఒకవైపు గోదావరి నది, మరోవైపు ప్రకృతి రమణీయతల నడుమ కోనసీమలో ఇంతటి అద్భుతమైన పిరమిడ్ క్షేత్రాన్ని నిర్మించడం అభినందనీయని ఇది అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించే సత్తా ఉన్న ప్రాంతంగా అభివర్ణించారు. ఆంధ్రప్రదేశ్ ప్రత్యేకతలైన స్పిరుచ్యువాలిటీ, వెల్‌నెస్ సెంటర్లు, యోగా, ఆయుర్వేదం, ధ్యాన కేంద్రాలలో పెట్టుబడులు పెట్టేందుకు పలువురు గ్లోబల్ ఇన్వెస్టర్లు సుముఖత వ్యక్తం చేస్తున్నారని గుర్తు చేశారు. గోదావరి తీర ప్రాంతాన్ని కలుపుతూ సమగ్ర పర్యాటక సర్క్యూట్‌ను సిద్ధం చేస్తామని హామీ ఇచ్చారు. గోదావరిలో వాటర్ స్పోర్ట్స్, రాజవరం పిరమిడ్ క్షేత్రం, వాడపల్లి శ్రీవెం కటేశ్వరస్వామి ఆలయం, ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవ స్వామి దేవాలయాలతో పాటు కోనసీమ ప్రకృతి అందాలు, సేంద్రీయ వ్యవసాయ క్షేత్రాలను అనుసంధానిస్తూ ప్రతిపాదనలు సిద్ధం చేస్తామని తెలిపారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి పర్యాటక శాఖ ద్వారా పక్కాగా సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డి ఆర్ పి) తయారు చేయించి కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ దృష్టికి తీసుకెళ్లి నిధుల సాధనకు కృషి చేస్తానని భరోసానిచ్చారు. దీని ద్వారా ఇన్ బౌండ్ టూరిజం పెరిగి పర్యాటకుల రాక గణనీయంగా పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. శాంతియుత, ఆరోగ్యకరమైన సమాజ స్థాపన కోసం బ్రహ్మర్షి పితామహ పత్రీజీ అందించిన ధ్యాన సూచనలను ప్రతి ఒక్కరూ పాటించాలని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ సూచించారు. ఆధ్యాత్మిక చింతనతో పాటు పర్యాటకాభివృద్ధికి కృషి చేస్తున్న నిర్వాహకులకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## మోడీ, అమిత్ షా రాజ్యాంగాన్ని మారిస్తే భారత్ రెండు ముక్కలు

**- రెండు కుటుంబాల పాలనలో రాష్ట్రం అప్పుల పాలు**

**- కాపుల్ని కాంగ్రెస్ సీఎం చేస్తుంది : డాక్టర్ చింతా మోహన్**




**నెల్లూరు, (రాజధాని వార్తలు):** భారత ప్రధాని మోడీ, కేంద్ర హోం శాఖ అమిత్ షాలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్నారని, ఆగస్టులో ఆ కార్యక్రమానికి పూనుకునే అవకాశం ఉందని, అదే జరిగితే భారత్ దేశం రెండు ముక్కలై ఉత్తర, దక్షిణ భారతదేశాలుగా విడిపోతాయని కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ చింతామోహన్ ఆందోళన వ్యక్తం చేశారు. నెల్లూరులోని ప్రెస్ క్లబ్లో మంగళవారం ఉదయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మోడీ విద్యావంతుడు కాదని నాలుగో తరగతి వరకే చదువుకున్నాడని, ఆయనకి రాజ్యాంగం చదవడం రాదని చదవడని, తెలియదని విమర్శించారు. అమిత్ షా ఏమి చదువుకున్నాడో తనకు తెలియదన్నారు. వీరిద్దరి 12 ఏళ్ల పాలనలో భారత్‌దేశంలో నిరుద్యోగం, ధరలు పెరిగిపోయాయన్నారు. మోడీ అధికారంలోకి వచ్చినప్పుడు యూరియా బస్తా 175 రూపాయలు ఉంటే ఇప్పుడు వెయ్యి రూపాయలు, గ్యాస్ ధర 370 ఉంటే ఇప్పుడు వెయ్యి రూపాయలు, పెట్రోలు డీజిల్ ధర 60 ఉంటే ఇప్పుడు 110 నుంచి 120 వరకు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వీరి పాలనలో ప్రతి నిరుద్యోగిలో నిరాశ నిస్పృహ, విద్యార్థుల్లో ఆందోళన కనబడు తోందని ఆవేదన వ్యక్తం చేశారు. నారా చంద్రబాబు నాయుడు, వైయస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబాల పాలన రాష్ట్రంలో 30 ఏళ్ల పాటు సాగిందన్నారు. రాజశేఖర్ రెడ్డి, నారా చంద్రబాబు నాయుడు నిరుపేద కుటుంబాల నుంచి వచ్చారన్నారు. పాదయాత్రల ద్వారా అధికారంలోకి వచ్చిన వారు ఒక్కో అడుగుకి ఒక్కో కోటి సంపాదించారని ఆరోపించారు. మొత్తం మీద వారి 30 ఏళ్ల పాలనలో రాష్ట్రానికి 10 లక్షల కోట్ల రూపాయల అప్పులు మిగిలాయని, వాటికి ఏడాదికి 50 వేల కోట్ల రూపాయల వడ్డీ కట్టాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. టిడిపి నుంచి గానీ, వైఎస్ఆర్సిపి నుంచి గానీ కాపులు ముఖ్యమంత్రి అయ్యే అవకాశం లేదన్నారు. కాపులంతా కాంగ్రెస్ పార్టీలో చేరి ఆదరిస్తే తమ పార్టీ కాపుల్ని ముఖ్యమంత్రి చేస్తుందని చెప్పారు. తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభానికి లక్ష రూపాయలు మాత్రమే ఖర్చయిందని, ఇప్పుడు భోగాపురం విమానాశ్రయ ప్రారంభానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 30 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం అవసరమా, ఇది ఎవరబ్బ సొత్తని ప్రశ్నించారు. ముత్తుకూరులో పరిశ్రమల కారణంగా కాలుష్యమయమై పర్యావరణం పూర్తిగా నెల్లూరు జిల్లా కలెక్టర్ ఆ ప్రాంతాన్ని సందర్శించి పరిశీలించి పర్యావరణ పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ఇద్దరు బ్యాగ్ లిఫ్టర్లు అరెస్ట్

**- రూ. 20 లక్షలు విలువచేసే 174 గ్రాముల ఆభరణాలు రికవరీ**




**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికుల బ్యాగులను దొంగలించి వాటిలోని విలువైన బంగారు ఆభరణాలను చోరీ చేస్తున్న ఇద్దరు నిందితులను మంగళవారం పోలీసుల అరెస్టు చేసి వారి నుంచి రూ. 20 లక్షలు విలువ చేసే ఆభరణాలను రికవరీ చేశారు. ఈ మేరకు పెద్దాపురం డిఎస్పీ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిఎస్పి ఏబిజి తిలక్ చోరీ వివరాలను వెల్లడించారు. డి.ఎస్.పి మాట్లాడుతూ బాధితులు పి లక్ష్మి తన బంధువుల అమ్మాయి పెళ్లి నిమిత్తం ఏప్రిల్ 30న గోకవరం వెళ్లేందుకు సర్పవరంలో బయలుదేరి సామర్లకోట వచ్చి అక్కడి నుండి రాత్రి సుమారు 7 గంటల సమయంలో గోకవరం వెళ్ళే బస్సు ఎక్కగా పెద్దాపురం వచ్చేసరికి చూసుకోగా పిర్యాది హ్యాండ్ బ్యాగులో నుండి బంగారు నల్లపూ సల దండ, నెక్లెస్ రెండు కలిపి సుమారు 64 గ్రాములు దొంగిలించినట్లు గుర్తించారు. దానితో వారు పెద్దాపురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు అయినట్టు చెప్పారు. అలాగే మరో బాధితురాలు ఎం రేఖ అనే ప్రయాణికురాలు ఏప్రిల్ 1 న తెల్లవారుఝామున సుమారు 4.30 గంటల సమయంలో విశాఖపట్నంలో కాకినాడ వెళ్ళే బస్సు ఎక్కి కాకినాడ వచ్చి చూసుకోగా బస్సులో తన బ్యాగ్లో పెట్టుకున్న బంగారు గాజులు -2, బ్రాస్ లైట్-1, బంగారు గొలుసు -1, నల్లపూసల దండ-1, చిన్న నల్ల పూసల దండ -1, బంగారు ఉం గరం-1, చెవిలీలు ఒక జత చోరీ కాబడినట్టు గుర్తించారన్నారు. వాటి మొత్తం బరువు సుమారు 112 గ్రాములు ఉన్నాయన్నారు. ఈ మేరకు కాకినాడ 2వ పట్టణ లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్‌లో దానిపై కేసు నమోదు అయినట్టు వివరిం చారు. ఈ కేసుల్లో ఎటువంటి క్లూ లేనప్పటికీ, కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ ఆదేశాల మేరకు కాకినాడ జిల్లా అదనపు ఎస్పీ డా. మహంతి కిషోర్ కుమార్ పర్యవేక్షణలో పెద్దాపురం డిఎస్పీ ఎబిజీ తిలక్ ఆధ్వర్యంలో పెద్దాపురం సీఐ వైఆర్కె శ్రీనివాస్, పెద్దాపురం క్రైమ్ సీఐ ఆర్ అంకబాబు, పెద్దాపురం పోలీస్ స్టేషన్ ఎస్సైయు పాపారావు, క్రైమ్ సిబ్బంది బాలాజీ, రమణ, బాలబాలాజిలు ప్రత్యేక బృందాలుగా కృషి చేసి ఈ కేసులో ముద్దాయిలైన నంద్యాల జిల్లా, ఆత్మకూరు మండలం, సిద్దాపురం గ్రామానికి చెందిన గుంజ గిడ్డన్న (41), తమ్మిశెట్టి వాణి (26) లను మంగళవారం పెద్దాపురం పాండవుల మెట్ట సెంటర్ వద్ద అరెస్ట్ చేసి చోరీ సొత్తుని స్వాధీనం చేసుకున్నట్టు డిఎస్పీ వివరించారు. వీరు సామర్లకోటకు రైలులో వచ్చి తరువాత చుట్టుప్రక్కల రద్దీగా ఉన్న బస్‌లలో బ్యాగ్ దొంగతనాలకు పాల్పడుతుంటారని, ప్రయాణీకులు బస్‌లలో, ఆటోలలో ప్రయాణాలు చేసేటప్పుడు విలువైన బంగారు వస్తువులు బ్యాగ్‌లలో, కర్రల బ్యాగ్‌లలో ఉంచుకోవద్దు అని డిఎస్పీ పెద్దాపురం వారు తెలిపారు.

## గిరిజన నాయకులకు సంక్షేమ పథకాలు, హక్కుపత్రాలపై శిక్షణా కార్యక్రమం

**దొరవారిసత్రం, (రాజధాని వార్తలు):** కేమెల్ సంస్థ ఆధ్వర్యంలో వెలుగు శిక్షణా భవనము, దొరవారిసత్రము నందు ప్రభుత్వం కల్పిస్తున్న సాంఘిక సంక్షేమ పథకాలు, సాంఘిక భద్రతా మరియు హక్కు పత్రాలు పొందడము మరియు సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ, ఏనాదులకు కల్పిస్తున్న పథకాలు గురించి, అవగాహన శిక్షణా కార్యక్రమము జరిగింది. ఈ కార్యక్రమానికి మండలంలోని దాదాపు 30 గ్రామాల నుండి 80 మంది గిరిజన నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ఐ.టి.డి.ఎ, నెల్లూరు నుండి ముఖ్య అతిథిగా విచ్చేసిన డి.వి.రమణయ్య, ఎ.పి.ఓ (ఫిషరీస్) మాట్లాడుతూ యానాదులకు వున్న పథకాలు గురించి వ్యక్తిగత విషయాలు కాకుండా సామాజిక సమస్యలు మాత్రమే మాకు అర్జీల రూపంలో ఇవ్వాలి, వాటిని అన్ని శాఖలకు పంపి పరిష్కరిస్తామని చెప్పారు. కార్యక్రమంలో పాల్గొన్న గిరిజన నాయకులు ఆయా గ్రామాల్లో వున్న భూ సమస్యలు, త్రాగునీరు, స్మశానాలు, ఇండ్లు, ఇంటి స్థలాలు, ప్రభుత్వ పథకాలు గురించి మాట్లాడినారు. కార్యక్రమానికి ఐ.టి.డి.ఎ, నెల్లూరు నుండి అథితిగా విచ్చేసిన నిరంజన్, ఎ.పి.ఓ (ల్యాండ్స్) మాట్లాడుతూ యానాదులకు వున్న పథకాల్లో భూములకు సంబంధించి, ఇక్కడ తనియాలి మరియు సిద్ధిపురంలో వున్న భూమి సమస్యలు మరియు గిరిజన గ్రామాల్లో వున్న సమస్యలపై పనిచేస్తామని చెప్పారు. ఐ టి డీ ఎ.నుండి బాలాజీ స్కిల్ డెవలప్మెంట్ అధికారి మాట్లాడుతూ యువతీ యువకులకు స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాల్లో శిక్షణ ఇచ్చి కంపెనీల్లో కూడా ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. కేమెల్ సంస్థ డైరెక్టర్ గరిక ఈశ్వరయ్య మాట్లాడుతూ ప్రభుత్వం గిరిజనులకు కల్పిస్తున్న సాంఘిక సంక్షేమ పథకాలు, ప్రధానంగా పింఛన్లు, అన్నదాత సుఖీభవ, పి.ఎం. కిసాన్, తల్లికి వందనము మరియు సాంఘిక భద్రతా మరియు హక్కు పత్రాలు, ప్రదానంగా ఆధార్ కార్డ్స్, రేషన్ కార్డ్స్, కులం ధ్రువీకరణ, జనన మరియు మరణ ధ్రువీకరణ పత్రాలు గురించి వివరంగా తెలుపుతూ, వాటిని పొందడము ఎలా అనే విషయాలపై పూర్తిగా అవగాహన కల్పించారు. ఇందులో గ్రామస్తులు మాట్లాడుతూ కావలసిన పనుల కొరకు ప్రభుత్వ అధికారుల దగ్గరకు వెళితే ఏవిదంగా సహకరిస్తున్నారు అనే విషయాలు వేదిక మీద చెప్పుకొచ్చారు. మొత్తం మీద కేమెల్ సంస్థ నిర్వహించిన కార్యక్రమము ప్రజలకు ఎంతో చైతన్యవంతుల్ని చేసిందని కొంతమంది మాట్లాడుకున్నారు. ఈ కార్యక్రమంలో కేమెల్ సంస్థ నుండి కృష్ణవేణి, ప్రాజెక్ట్ మేనేజర్, సిబ్బంది మల్లిక, ఈగా వంశి, బత్తినయ్య, డి.వి.రమణయ్య, సింధు, రాజేష్, జయలక్ష్మి, సరసమ్మ పాల్గొన్నారు.

# రాయల్ లుక్‌లో అందర్నీ తమ వైపు తిప్పుకున్న క్యూట్ జోడీ!



టాలీవుడ్‌లో 'మహా సముద్రం' సినిమా ద్వారా పరిచయమై, ఆ తర్వాత ప్రేమలో పడి వివాహ బంధంతో ఒకటైన సిద్ధార్థ్, అదితి రావు హైదరి క్యూట్ కపుల్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ లవ్లీ పెయిర్ తాజాగా ప్రముఖ డిజైనర్ జయంతి రెడ్డి నిర్వహించిన ఫ్యాషన్ షోలో ర్యాంప్ వాక్ చేసి అందరి దృష్టినీ ఆకర్షించారు. తమ రాయల్ అవుట్‌ఫిట్స్, అదిరిపోయే కెమిస్ట్రీతో ఈ షోకే ప్రత్యేక ఆకర్షణగా నిలిచి సరికొత్త 'కపుల్ గోల్స్' సెట్ చేశారు.

**రాయల్ లుక్‌తో అదితి మెరుపులు:**

ఈ ఫ్యాషన్ షోలో అదితి రావు హైదరి రాయల్ ప్రిన్సెస్‌లా మెరిసిపోయారు. ఆమె గోల్డ్ అండ్ బేజ్ కలర్ కాంబినేషన్‌లో ఉన్న హెవీలీ ఎంబ్రాయిడరీ పెప్లమ్ బాడీస్, దానికి మ్యాచింగ్‌గా గ్రాండ్ జర్దోజీ వర్క్, పూసల అలంకరణ ఉన్న షరారా స్కర్ట్ ధరించి ర్యాంప్‌పై కనువిందు చేశారు. ఇక ఆమె ఎలిగెంట్ లుక్ ఫ్యాషన్ ప్రియులను విశేషంగా ఆకట్టుకుంది.

**సిద్ధార్థ్ హెరిటేజ్ షేర్వానీ స్టైల్:**

ఇక సిద్ధార్థ్ కూడా అదితి డ్రెస్‌కు పర్ఫెక్ట్‌గా మ్యాచ్ అయ్యేలా బేజ్ కలర్ హెరిటేజ్ షేర్వానీ జాకెట్, ధోతీ స్టైల్ ట్రౌజర్స్ ధరించి చాలా క్లాసీగా కనిపించారు. ఆయన మెడలో వేసుకున్న మల్టీ-లేయర్డ్ పెర్ల్ అండ్ ఎమరాల్డ్ హారం ఆయన రాయల్ లుక్‌ను మరింత హైలైట్ చేసింది.

**మ్యాజికల్ కెమిస్ట్రీతో అలరించిన జోడీ:**

డిజైనర్ జయంతి రెడ్డి రూపొందించిన 'ది గిల్డెడ్ ఎరా' కలెక్షన్‌కు షోస్టాపర్లుగా విచ్చేసిన ఈ జంట, స్టేజీపై కలిసి నడుస్తుంటే నిజమైన రాజకుమారుడు, రాజకుమారి నడుస్తున్నట్లే ఉందంటూ నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇక వీరిద్దరి మధ్య ఉన్న బాండింగ్, ఈజీ కెమిస్ట్రీ ర్యాంప్ వాక్‌ను మరింత స్పెషల్‌గా మార్చేశాయి.


**సోషల్ మీడియాలో పోస్టర్లు ట్రెండింగ్:**

ఈ ఫ్యాషన్ ఈవెంట్‌కు సంబంధించిన పిక్స్, వీడియోలు సోషల్ మీడియాలో క్షణాల్లో వైరల్‌గా మారాయి. "ప్యూర్ రాయల్ ఎలిగెన్స్" అని కామెంట్లు చేస్తూ ఫ్యాన్స్ ఈ పిక్స్‌ను విపరీతంగా షేర్ చేస్తున్నారు. ఇక నిజ జీవితంలోనే కాకుండా ఇలాంటి ఈవెంట్లలోనూ తమ కెమిస్ట్రీతో ప్రతీ ఒక్కరినీ మైమరపిస్తున్నారు ఈ క్యూట్ జోడీ.

**పెళ్లి తర్వాత కూడా అదే మ్యాజిక్:**

సినిమా పరిచయం నుంచి రీల్ అండ్ రియల్ లైఫ్ పార్ట్‌నర్స్‌గా మారిన సిద్ధార్థ్-అదితి, తమ అప్యాయతతో ఎప్పుడూ వార్తల్లో నిలుస్తుంటారు. ఇక ఈ ర్యాంప్ వాక్‌లో చూపించిన రాయల్ అండ్ క్యూట్ లుక్స్ వారి బంధం ఎంత ముచ్చటగా ఉందో మరోసారి చాటి చెప్పాయి.

# రామాయణం - స్పైడర్ మాన్ క్రాస్ కల్చరల్ ప్రమోషన్ స్ట్రాటజీ!





భారతీయ చలనచిత్ర పరిశ్రమలో గ్లోబల్ స్థాయి ప్రాజెక్ట్‌ల ప్రమోషన్స్ పద్ధతులు వేగంగా మారుతున్నాయి. దేశీయ మార్కెట్‌కే పరిమితం కాకుండా అంతర్జాతీయ స్థాయి ప్రేక్షకులను ఆకర్షించేందుకు మేకర్స్ తెలివైన వ్యూహాలను అమలు చేస్తున్నారు. ఈ కోవలోనే బాలీవుడ్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న గ్లోబల్ ప్రాజెక్ట్ రామాయణం ట్రైలర్‌ను హాలీవుడ్ సూపర్ హీరో సినిమా స్పైడర్ మన్: బ్రాండ్ న్యూ డేతో పాటు అటాచ్ చేసి విడుదల చేయాలని నిర్ణయించడం హాట్ టాపిక్‌గా మారింది. ఈ క్రాస్-కల్చరల్ ప్రమోషన్ స్ట్రాటజీ వెనుక భారీ బిజినెస్ వ్యూహం దాగి ఉంది. హాలీవుడ్ చిత్రాలకు ప్రపంచవ్యాప్తంగా ముఖ్యంగా భారతదేశం యువతలో..మల్టీప్లెక్స్ ఆడియన్స్‌లో విపరీతమైన క్రేజ్ ఉంటుంది. స్పైడర్ మన్‌లాంటి గ్లోబల్ ఫ్రాంచైజీకి ఉన్న మాస్ అప్పీల్‌ను క్యాష్ చేసుకుంటూ పౌరాణిక కావ్యం రామాయణం ట్రైలర్‌ను థియేటర్లలో ప్రదర్శించడం ద్వారా అసాధారణమైన రీచ్ సాధించొచ్చని మేకర్స్ భావిస్తున్నారు. హాలీవుడ్ సినిమా కోసం థియేటర్లకు వచ్చే కోట్లాది మంది కనుల ముందు నేరుగా విజువల్ వండర్ ట్రైలర్ పడటంతో సినిమాపై అంచనాలు ఒక్కసారిగా ఆకాశాన్నంటుతాయి. ఈ వినూత్న ప్రమోషనల్ స్ట్రాటజీ భారతీయ మార్కెట్‌ను మాత్రమే కాకుండా ఓవర్సీస్ బాక్సాఫీస్‌ను కూడా టార్గెట్ చేసుకుని ప్లాన్ చేసినట్లు ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. హాలీవుడ్ - బాలీవుడ్ కంటెంట్‌ను మిక్స్ చేసి అమలు చేస్తున్న క్రాస్-కల్చరల్ విధానం వల్ల పాశ్చాత్య దేశాల ప్రేక్షకులకు కూడా మన ఇతిహాసాల గొప్పదనం సులభంగా పరిచయం అవుతుంది. గ్లోబల్ ఆడియెన్స్‌ను థియేటర్ల వైపు రప్పించడానికి ఇదొక అద్భుతమైన మార్కెటింగ్ టెక్నిక్‌గా నిలుస్తుంది. భారతీయ సినిమాలను గ్లోబల్ మార్కెట్‌లోకి తీసుకువెళ్లడంలో ఇలాంటి వ్యూహాలు ఎంతో కీలకం. రామాయణంలాంటి యూనివర్సల్ అప్పీల్ ఉన్న కథను ప్రపంచ స్థాయి ప్రేక్షకులకు చేరవేయాలంటే సరిగ్గా అలాంటిదే గ్లోబల్ రీచ్ ఉన్న హాలీవుడ్ ప్లాట్‌ఫారమ్‌ను ఉపయోగించుకోవడం మేకర్స్ దూరదృష్టికి నిదర్శనం. సినిమా విడుదలకు ముందే ప్రేక్షకులలో బలమైన బజ్‌ను క్రియేట్ చేయడానికి ట్రైలర్ అటాచ్‌మెంట్ ప్లాన్ ఎంతో దోహద పడుతుంది.

పెద్ద సినిమాల బిజినెస్ పరంగా చూస్తే ఈ రకమైన కొలాబరేటివ్ ప్రమోషన్స్ వల్ల డిస్ట్రిబ్యూటర్లకు, నిర్మాతలకు భారీగా పబ్లిసిటీ ఖర్చులు తగ్గుతాయి. గ్లోబల్ స్థాయిలో సినిమాకు అసాధారణమైన హైప్ వస్తుంది. సోషల్ మీడియా యుగంలో విభిన్నమైన మార్కెటింగ్ స్ట్రాటజీ ఇంటర్నేషనల్ ట్రెండింగ్‌లో నిలవడానికి కూడా అవకాశం ఉంటుంది. సినిమా ఇండస్ట్రీలో మారుతున్న వ్యాపార పద్ధతులకు ఇదొక చక్కటి ఉదాహరణగా చెప్పుకోవచ్చు. -స్పైడర్ మన్- సినిమాతో రామాయణం ట్రైలర్‌ను జత చేయడం అనేది సాధారణ ప్రమోషన్ మాత్రమే కాదు. భారతీయ సినిమా సత్తాను ప్రపంచానికి చాటి చెప్పే శక్తివంతమైన గ్లోబల్ బిజినెస్ వ్యూహం. ఈ సరికొత్త క్రాస్-కల్చరల్ ప్రమోషనల్ స్ట్రాటజీ బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సంచలనాలు సృష్టిస్తుందో చూడాలి.

# అర్జున్ రెడ్డి, యానిమల్ తర్వాత.. వంగా పిక్చర్స్ 'రోమాంచకం'




ఒక సక్సెస్ ఫుల్ కాంబినేషన్ మళ్లీ రిపీట్ అవుతుందంటే ఇండస్ట్రీలో దానిపై ఆసక్తి ఉండటం సహజం. ఇప్పుడు నిర్మాణ సంస్థ వంగా పిక్చర్స్, ఓవర్సీస్ డిస్ట్రిబ్యూటర్ నిర్వాణ సినిమాస్ కాంబినేషన్‌లో సరిగ్గా ఇలాంటి బజ్ కనిపిస్తోంది. గతంలో వీరిద్దరి కాంబినేషన్లో వచ్చిన అర్జున్ రెడ్డి, యానిమల్ సినిమాలు ఓవర్సీస్ బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇప్పుడు ఇదే తరహాలో కంటిన్యూ చేస్తూ రోమాంచకం అనే కొత్త సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ రోమాంచకం చిత్రాన్ని సెప్టెంబర్ 3న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి తీసుకురాబోతున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. దీనికి సంబంధించి ఓవర్సీస్ రిలీజ్ బాధ్యతలను నిర్వాణ సినిమాస్ తీసుకుంది. ఇక అమెరికాలో ఈ సినిమా ప్రీమియర్స్ ఒకరోజు ముందుగానే అంటే సెప్టెంబర్ 2నే పడబోతున్నాయి. గత చిత్రాల ట్రాక్ రికార్డ్ దృష్ట్యా ఓవర్సీస్ మార్కెట్‌లో ఈ సినిమాకు బజ్ క్రియేట్ అయ్యే అవకాశాలు ఉన్నాయని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. సందీప్ రెడ్డి వంగా సమర్పిస్తున్న ఈ సినిమాను వంగా ప్రణయ్ రెడ్డి నిర్మిస్తున్నారు. వేణుగోపాల్ రెడ్డి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. సుమంత్ ప్రభాస్, అనంతిక ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ సినిమా పోస్టర్ చూస్తుంటే ఒక క్యూట్ లవ్ స్టోరీలా అనిపిస్తోంది. భద్రకాళి పిక్చర్స్ ప్రొడక్షన్ బ్యానర్‌తో కలిసి వంగా పిక్చర్స్ ఈ ప్రాజెక్ట్ ను చాలా సైలెంట్‌గా పూర్తి చేసి రిలీజ్‌కు సిద్ధం చేసింది. ఇక రిలీజ్ చేసిన పోస్టర్‌లో సినిమా థీమ్‌ను చాలా క్లియర్‌గా చెప్పారు. ప్రేమ, హాస్యం, ఉత్కంఠ అనే ట్యాగ్ లైన్‌తో ఈ సినిమా రాబోతోంది. పోస్టర్ బ్యాక్ గ్రౌండ్‌లో హైదరాబాద్ సిటీకి సంబంధించిన బస్సులు, ఆటోలు, ముఖ్యమైన ఐకానిక్ ప్లేసెస్‌తో ఒక హార్ట్ సింబల్‌ను డిజైన్ చేసిన విధానం ఆకట్టుకుంటోంది. దీన్నిబట్టి ఇదొక సిటీ బ్యాక్ డ్రాప్‌లో సాగే రొమాంటిక్ సస్పెన్స్ డ్రామా అని అర్థం చేసుకోవచ్చు. ఈ ప్రాజెక్ట్‌కు వాసుకి వైభవ్ సంగీతం అందిస్తుండగా, పవన్ పాపుల సినిమాటోగ్రఫీ బాధ్యతలు తీసుకున్నారు. పోస్టర్‌లో నెట్ ఫ్లిక్స్ లోగో కూడా కనిపించడంతో, థియేట్రికల్ రన్ తర్వాత ఈ సినిమా ఆ ఓటీటీలో స్ట్రీమింగ్ కాబోతోందని క్లారిటీ వచ్చేసింది. టి సిరీస్ సౌత్ ద్వారా ఈ సినిమా మ్యూజిక్ బయటకు రాబోతోంది. టెక్నికల్‌గా చూసుకుంటే సినిమాకు ఒక డీసెంట్ టీమ్ కుదిరినట్లే కనిపిస్తోంది. కంటెంట్ క్లిక్ అయితే చిన్న సినిమాలకు కూడా ఓవర్సీస్‌లో మంచి ఆదరణ దక్కుతున్న రోజులివి. దానికి తోడు వంగాలాంటి బ్రాండ్ నేమ్, నిర్వాణ సినిమాస్‌లాంటి డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ తోడవడంతో రోమాంచకంకి రిలీజ్ పరంగా ఒక మంచి ఫ్లాట్ ఫామ్ దొరికింది. అయితే బాక్సాఫీస్ దగ్గర నిలబడాలంటే మాత్రం పోస్టర్ మీద చెప్పిన ఆ ఉత్కంఠ, ప్రేమ ఏ స్థాయిలో వర్కౌట్ అయ్యాయి అనేది సెప్టెంబర్ 3న స్క్రీన్ మీదే తేలనుంది.

# దేశం దాటిన ప్రతిభ.. రిషబ్ శెట్టికి అంతర్జాతీయ సత్కారం!



కన్నడ చిత్ర పరిశ్రమకు చెందిన రిషబ్ శెట్టి గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. 2017లో సినీ రంగంలోకి అడుగుపెట్టిన ఈయన.. క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా చేస్తూ 2016లో రికి, కిరిక్ పార్టీ అనే చిత్రాలకు దర్శకత్వం వహించారు. 2018లో వచ్చిన బెల్ బాటమ్ చిత్రంలో హీరోగా నటించి నటుడిగా కూడా పరిచయమయ్యారు. వాస్తవానికి ఫిలిం డైరెక్షన్లో డిప్లమా పూర్తి చేసిన ఈయన కన్నడ దర్శకుడు ఏ ఎం ఆర్ రమేష్ వద్ద సైనైడ్ చిత్రానికి అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేసి.. 2010లో ఇండస్ట్రీలోకి అడుగు పెట్టారు.

**రిషబ్ శెట్టికి ప్రతిష్టాత్మక అవార్డు :**

దాదాపుగా దశాబ్ద కాలానికి పైగా కన్నడ ఇండస్ట్రీలోనే సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరించిన రిషబ్ శెట్టి.. కాంతారా చిత్రంతో ఊహించని విజయాన్ని సొంతం చేసుకున్నారు. 2022లో వచ్చిన ఈ చిత్రానికి దర్శకుడిగా కూడా పనిచేయడం గమనార్హం. ముఖ్యంగా ఈ ఒక్క సినిమాతో పాన్ ఇండియా స్టార్‌గా అవతరించారు రిషబ్ శెట్టి. ఈ చిత్రానికి ప్రీక్వెల్‌గా వచ్చిన కాంతారా చాప్టర్ 1 సినిమా కూడా ప్రపంచవ్యాప్తంగా అంతే గుర్తింపును సొంతం చేసుకుంది. ప్రస్తుతం జై హనుమాన్ సినిమాలో కీలక పాత్ర పోషిస్తున్న రిషబ్ శెట్టికి తాజాగా ప్రతిష్టాత్మక అవార్డు లభించింది.

**లీడర్షిప్ ఇన్ సినిమా అవార్డు:**

భారతీయ చిత్రాలకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపును తీసుకొచ్చినందుకుగాను ఇండియన్ ఫిలిం ఫెస్టివల్ ఆఫ్ మెల్బోర్న్ 'లీడర్షిప్ ఇన్ సినిమా' అవార్డుతో రిషబ్ శెట్టిని సత్కరించనున్నారు. ఆస్ట్రేలియాలో జరగనున్న ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరుకానున్న రిషబ్ శెట్టికి ఆగస్టు 13వ తేదీన ఈ అవార్డును ప్రధానం చేయబోతున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. ప్రస్తుతం ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో పలువురు సెలబ్రిటీలు, అభిమానులు, నెటిజెన్లు రిషబ్ శెట్టికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

**రిషబ్ శెట్టి ప్రస్తుత సినిమాలు:**

రిషబ్ శెట్టి ప్రస్తుత సినిమాల విషయానికొస్తే.. ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగంగా ఆయన దర్శకత్వం వహిస్తున్న జై హనుమాన్ సినిమాలో హనుమంతుడిగా నటిస్తున్నారు. అలాగే 18 వ శతాబ్దపు బెంగాల్ నేపథ్యంలో రాబోతున్న ద్విభాష చిత్రంలో కూడా నటిస్తున్నారు. దీనికి అశ్విన్ గంగరాజు దర్శకత్వం వహిస్తున్నారు. అలాగే చత్రపతి శివాజీ మహారాజ్ సినిమాలో కూడా నటిస్తున్నారు. ఈ చిత్రాలతో పాటు కాంతారా చాప్టర్ 2లో కూడా నటిస్తున్నారు రిషబ్ శెట్టి.. ప్రస్తుతం ఈ సినిమా స్క్రిప్ట్ పనులు కూడా జరుగుతున్నట్లు తెలుస్తోంది.

ఏది ఏమైనా ఒకవైపు హీరోగా, మరొకవైపు దర్శకుడిగా సినిమాలను నిర్మిస్తూ దూసుకుపోతున్న రిషబ్ శెట్టి.. నిర్మాతగా కూడా మంచి పేరు సొంతం చేసుకున్నారు. పలు కన్నడ చిత్రాలకు దర్శకత్వం వహిస్తూ దూసుకుపోతున్న ఈయన.. కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ 126వ చిత్రానికి కూడా దర్శకత్వం వహిస్తున్నారు.

# రెండేళ్లలో చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని ఇంటింటికి వెళ్లి వివరించిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి






**కోవూరు, (రాజధాని వార్తలు):** కోవూరు నియోజకవర్గం ఇందుకూరు పేట మండలం కొత్తూరు చింతోపునందు పందిటి పోలయ్య తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఆధ్వ ర్యంలో గడిచిన రెండేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం అందించిన సంక్షేమం చేసిన అభివృద్ధి పనులపై సమగ్రంగా ప్రజలకు వివరించేందుకు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తెలుగు తమ్ముళ్లు ఇంటింటి బాట పట్టారు. ప్రతి గడప తొక్కి అభివృద్ధిని వివరించడంతో పాటు స్థానిక సమస్య లను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి స్వయంగా ఇందులో పాల్గొని ప్రజలతో మమేకమయ్యారు ప్రజ లకు కరపత్రాలు అందించి ప్రగతిని వివరించారు. అదేవిధంగా రానున్న మూడేళ్లలో చేయబోతున్న పనులు అందించబోయే సంక్షేమాన్ని కూడా ప్రజలకు తెలియజేశారు. వ్యక్తిగతంగా ఒక్కొక్కరిని కలిసి స్థానికంగా నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటిని పరిష్కరించబోయే సమయాన్ని తెలియజేస్తూ కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో



తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పందిటి పోలయ్య.



ఎక్స్ ఎం పి టి సి మునగాల రంగారావు.

# బుచ్చిరెడ్డిపాళెంలో రూ.14 కోట్లతో రోడ్డు మౌలిక వసతుల కల్పనకు ఎంపీ వేమిరెడ్డి విజ్ఞప్తి

**- ఎన్‌హెచ్-67 పరిధిలో లోడ్ బేరింగ్ పేవర్ బ్లాక్స్, ఫుట్‌పాత్, డ్రెయిన్ల నిర్మాణ పనులకు ఆమోదం తెలపాలని ఎన్‌హెచ్‌ఏఐ ఛైర్మన్‌కు లేఖ - ట్రాఫిక్ సమస్యలు, ప్రమాదాల నివారణకు అత్యవసర చర్యలు చేపట్టాలని కోరిన ఎంపీ**

**- బుచ్చిరెడ్డిపాళెం పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయం**



**ఢిల్లీ :** నెల్లూరు పార్లమెంటు పరిధిలోని కోవూరు నియోజకవర్గం బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాలిటీ పరిధిలో జాతీయ రహదారి మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని, ట్రాఫిక్ సమస్యలను పరిష్క రించాలని కోరుతూ నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా ఛైర్మన్ సంతోష్ కుమార్ యాదవ్‌కి నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లేఖ రాశారు. బుచ్చిరెడ్డిపాళెం పట్టణ పరిధిలోని జాతీయ రహదారి ఎన్‌హెచ్-67 (చుంచులూరు నుంచి నెల్లూరు వెళ్లే మార్గం) కిలోమీటర్ 722.33 నుంచి 724.800 వద్ద రూ.14 కోట్ల అంచనా వ్యయంతో భారీ వాహనాల రద్దీని, భారాన్ని తట్టుకునేలా భారాన్ని తట్టుకునే పేవర్ బ్లాక్స్ నిర్మాణ పనులను వెంటనే మంజూరు చేయాలని ఎంపీ వేమిరెడ్డి విజ్ఞప్తి చేశారు. నెల్లూరు నగరం నుంచి కేవలం 15 కిలోమీటర్ల దూరంలో ఎన్‌హెచ్-67పై ఉన్న బుచ్చిరెడ్డిపాళెం పట్టణం వేగంగా విస్తరిస్తూ శాటిలైట్ టౌన్‌గా ఎదుగుతోందని ఎంపీ వేమిరెడ్డి తెలిపారు. ప్రస్తుతం పట్టణ పరిధిలో తాత్కాలిక షెడ్లు, తోపుడు బండ్ల ఆక్రమణలు, క్రమరహిత వాహనాల పార్కింగ్, బాటసారులకు ప్రత్యేక ఫుట్‌పాత్ సౌకర్యం లేకపోవడం వల్ల నిత్యం ట్రాఫిక్ నిలిచిపోయి తరచూ ప్రమాదాలు జరుగుతు న్నాయని వివరించారు. పట్టణ ప్రాముఖ్యత, ప్రజల ప్రాణరక్షణను దృష్టిలో ఉంచుకుని అధికారులు ఇప్పటికే దీనిపై రూ. 14 కోట్లతో అంచనాలు సిద్ధం చేశారని, ఈ ప్రతిపాదనను ఎన్‌హెచ్‌ఏఐ ప్రాధాన్య ప్రాజెక్టుగా పరిగణించి పనులకు త్వరగా అనుమతులు మంజూరు చేయాలని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎన్‌హెచ్‌ఏఐ ఛైర్మన్‌ను కోరారు. దీనిపై ఎన్‌హెచ్‌ఏఐ ఛైర్మన్ సానుకూలంగా స్పందించారు, వీలైనంత త్వరగా పనులు ప్రారంభిస్తామని తెలియజేశారు.

# పమజుల మృతి సంతాప సభలో ప్రముఖ న్యాయవాది సుబ్బారెడ్డి




**నెల్లూరు, (రాజధాని వార్తలు):** సిపిఐ సీనియర్ నేత కామ్రేడ్ పమజుల దశరథరామయ్య మృతి తీరని లోటు అని ప్రముఖ న్యాయవాది గూడూరు సుబ్బారెడ్డి అన్నారు. ఆయన జీవితం ప్రజా సేవకే అంకితం చేసారని నిస్వార్థముతోనే అన్ని వర్గాలు వారికీ అండగా ఉండారని నెల్లూరు సీనియర్ సిపిఐ నేతగా ఉంటూ అనంత లోకాలకు వెళ్లడం బాధాకరమని అన్నారు. రాష్ట్ర స్థాయిలో ఆయన తెలియని వారు ఎవరు లేరని, నెల్లూరులో మంచి ఆణిముత్యంను కోల్పోవడం బాధగా ఉందని అన్నారు. ఆయన కుటుంబం సభ్యులను పరామర్శించడము జరిగింది. పమజులకు సంతాపం వ్యక్తం చేసారు.

ఈ కార్యక్రమంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి, సహచర న్యాయవాదులు వివిధ రంగాలు ప్రముఖ నేతలు అభిమానులు తదితరులు ఉన్నారు.

# రహదారి నిర్మాణానికి చర్యలు

**సామర్లకోట, (రాజధాని వార్తలు):** సామర్లకోట పట్టణంలోని 11వ వార్డులో రోడ్లు, డ్రైనేజీలు లేక ఇబ్బందులకు గురవుతున్నట్లు ఆ ప్రాంత ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు, గౌడ్ కార్పొరే షన్ డైరెక్టర్ బడుగు శ్రీకాంత్ మంగళవారం ఆ ప్రాంతాన్ని సందర్శించారు. కనీస రోడ్డు కూడా లేని పరిస్థితి అక్కడ నెలకొని ఉందని నాయ కులు నమ్మి శ్రీనివాస్, మహిళలు శ్రీకాంత్‌కు తెలిపారు. దానితో ఎమ్మెల్యే చినరాజప్ప, మున్సిపల్ అధికారుల సహకారంతో రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపడతామని శ్రీకాంత్ వార్డు ప్రజలకు



హామీ ఇచ్చారు.

# దివ్యాంగుల ఆరోగ్య భద్రతే లక్ష్యం

**- వైఎస్ఆర్‌సిపి దివ్యాంగుల విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల నాగేంద్ర**




**నెల్లూరు /గొలగముడి, (రాజధాని వార్తలు):** దివ్యాంగుల ఆరోగ్యము, రక్షణ కొరకు ఉపయోగపడే పలు రకాల కృత్రిమ అవయవాల విషయమై డా. సుభాష్మిత ప్రియదర్శని జూనియర్ పి & ఓ తో చర్చించడం జరిగిందని దివ్యాంగుల సంఘ నేత ఆవుల నాగేంద్ర అన్నారు. నెల్లూరు జిల్లాలోని, వెంకటాచలం మండలం, గొలగ మూడి గ్రామం భగవాన్ శ్రీశ్రీ వెంకయ్య స్వామి ఆశ్రమ వైద్యశాల నందు దేవాలయ ఈఓ ఆధ్వర్యంలో భగవాన్ మహావీర్ వికలాంగ్ సహాయత సమితి సహకారంతో నడుము క్రింది భాగాన తొలగించబడిన కాళ్లను కృత్రిమంగా తయారు చేసి ఉచితంగా మంజూరు చేయడం జరుగుచున్నది. ప్రతి నెల - నెలకు 25 మందికి మాత్రమే వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మంజూరు చేయడం జరుగుచున్నది. ఈ అవకాశాన్ని అర్హత కలిగిన దివ్యాం గులు సద్వినియోగం చేసుకోగలరని ఆకాంక్షిస్తున్నామని అన్నారు అవసరం అయిన వారు ఈ కింది నెంబర్‌కు కాల్ చేయవచ్చని అన్నారు. మొబైల్ నెం. : 6305418947.

# గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థల ద్వారా ఏపీకి రూ. 25.48 కోట్లు

**- పార్లమెంటులో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశ్నలకు కేంద్రం సమాధానం**

**- రాష్ట్రంలో 22 జిల్లాలను కవర్ చేస్తున్న 24 ఆర్ఎస్ఇటిఐ కేంద్రాలు**

**- మహిళలు, ఎస్‌సి, ఎస్‌టి, బిసి వర్గాలకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు**



**ఢిల్లీ :** గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి శిక్షణ ఇచ్చి ప్రోత్సహించేందుకు ఉద్దేశించిన గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థల పనితీరు, ఆంధ్రప్రదేశ్‌కు విడుదల చేసిన నిధులు, గ్రామీణ యువతకు అందిస్తున్న శిక్షణ, స్వయం ఉపాధి కల్పించేందుకు తీసుకుంటున్న చర్యలపై నెల్లూరు పార్ల మెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లోక్‌సభలో లిఖితపూ ర్వకంగా ప్రశ్నలు అడిగారు. ఎంపీ వేమిరెడ్డి ప్రశ్నలకు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రికమలేష్ పాశ్వాన్ మంగళవారం లోక్‌సభలో లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారు. దేశవ్యాప్తంగా గ్రామీణ యువతకు పరిశ్రమల అవసరాలకు తగిన నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్ మెంట్ ప్రోగ్రామ్స్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్స్ ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు రూ. 25.48 కోట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించిన వివరాల ప్రకారం, ఆర్ఎస్ఇటిఐ అనేది ఒక డిమాండ్ ఆధారిత పథకం. రాష్ట్రాలు సమర్పించే రీయింబర్స్ మెంట్ ప్రాతిపదికన కేంద్రం నిధులను విడుదల చేస్తుంది. 2022-23లో, 2021-22 బకాయిలతో కలిపి ఏపీకి రూ. 15.66 కోట్లు విడుదలయ్యాయి. 2023-24లో, రూ. 15.66 కోట్లు విడుదల చేశారు. 2026-27లో (జులై 24 నాటికి), 2023-24, 2024-25 సంవత్సరాల క్లెయిమ్‌లకు సంబంధించి రూ. 25.48 కోట్లను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. 2025-26 సంవత్సరానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నుంచి రీయింబర్స్‌మెంట్ క్లెయిమ్‌లు అందాల్సి ఉందని కేంద్ర మంత్రి తెలిపారు.

**ఏపీలో 22 జిల్లాల్లో 24 కేంద్రాలు**

రాష్ట్రంలో మొత్తం 28 జిల్లాలకు గాను ప్రస్తుతం 22 జిల్లాలను కవర్ చేస్తూ 24 ఆర్ఎస్ఇటిఐ కేంద్రాలు విజయవంతంగా పనిచేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం వివరించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో (2026-27) నిధులు విడుదలైన 13 జిల్లాల వివరాలను పరిశీలిస్తే.. విజయనగరం జిల్లాకు రూ. 4.81 కోట్లు, కృష్ణా జిల్లాకు రూ. 2.66 కోట్లు, చిత్తూరు జిల్లాకు రూ. 2.56 కోట్లు, శ్రీకాకుళం జిల్లాకు రూ. 1.96 కోట్లు, ప్రకాశం జిల్లాకు రూ. 1.93 కోట్లు, అనంతపురం జిల్లాకు రూ. 1.71 కోట్లు, ఏలూరు జిల్లాకు రూ. 1.70 కోట్లు, విశాఖపట్నం జిల్లాకు రూ. 1.57 కోట్లు, వైఎస్సార్ కడప జిల్లాకు రూ. 1.50 కోట్లు, తూర్పు గోదావరి జిల్లాకు రూ. 1.49 కోట్లు, నెల్లూరు జిల్లాకు రూ. 1.27 కోట్లు, గుంటూరు జిల్లాకు రూ. 1.20 కోట్లు, కర్నూలు జిల్లాకు రూ. 1.06 కోట్లు కేటాయించి విడుదల చేసినట్లు తెలిపారు.

**బలహీన వర్గాలు & మహిళలకు ప్రాధాన్యం**

గ్రామీణ పేద యువతను గుర్తించడంలో రాష్ట్ర గ్రామీణ జీవనోపాధి మిషన్లు, డిఆర్‌డిఏ, స్వయం సహాయక సంఘాలు భాగస్వామ్యం తీసుకుంటున్నామని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. ముఖ్యంగా మహిళలు, ఎస్సీ, ఎస్టీ, ఓబిసి ఇతర బలహీన వర్గాలకు ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. శిక్షణ పొందిన అభ్యర్థులు కేవలం సర్టిఫికేట్‌కే పరిమితం కాకుండా, సొంతంగా ఉపాధి యూనిట్లను నెలకొల్పేందుకు బ్యాంకుల ద్వారా క్రెడిట్ లింకేజీ (రుణ సదుపాయం) కల్పిస్తున్నట్లు వెల్లడించారు. శిక్షణ పూర్తయిన తర్వాత కూడా అభ్యర్థులకు మెంటార్‌షిప్, కౌన్సెలింగ్, వ్యాపారాభివృద్ధి సేవలు అందిస్తూ నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు కేంద్ర మంత్రి పేర్కొన్నారు.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call
## 9440662699, rajadhanivartalu.com

### EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

### HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యం.ఎ. రెహామాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

### MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్: 1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

### REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

### NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానసందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ బి.రమేష్, మంగళగిరి 0863-999999

### RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

### COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎష్టానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# అరుదైన వృక్ష జాతి మొక్కకు నామకరణం

- "క్రోటన్ ఉబ్బలమడుగెన్సిస్" అని పేరు పెట్టిన ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్
- తూర్పు కనుమల్లోని ఉబ్బలమడుగు జలపాతం ప్రాంతంలో గుర్తించిన కొత్త వృక్ష జాతి






**తిరుపతి, (రాజధాని వార్తలు):** తిరుపతి జిల్లా పరిధిలోని తూర్పు కనుమల్లో కొత్తగా గుర్తించిన అరుదైన వృక్ష జాతికి చెందిన మొక్కకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ నామకరణం చేశారు. యుఫోర్బియేసీ కుటుంబానికి చెందిన ఈ కొత్త జాతికి "క్రోటన్ ఉబ్బలమడుగెన్సిస్" అని పేరు పెట్టారు. ఉబ్బలమడుగు జలపాతానికి సమీపంలోని కంబకం కొండల ప్రాంతం ఈ మొక్కకు సహజ ఆవాసంగా ఉండటంతో, ఆ ప్రాంత పర్యావరణ ప్రాధాన్యాన్ని ప్రతిబింబించేలా ఈ పేరును ఖరారు చేశారు. అద్భుతమైన సుగంధ పరిమళాలను వెదజల్లే ఆకులు కలిగిన ఈ మొక్క ప్రత్యేకతలు పవన్ కళ్యాణ్‌ని ఆకట్టుకున్నాయి. ప్రధాన అటవీ సంరక్షణాధికారి పి.వి.చలపతిరావు తన పరిశోధనా సహచరులతో కలిసి తూర్పు కనుమల్లో నిర్వహించిన విస్తృత వృక్షశాస్త్ర పరిశోధనల సందర్భంగా ఈ కొత్త జాతి మొక్కను గుర్తించారు. శాస్త్రీయ పరిశీలనల్లో, సమీప సంబంధిత జాతి అయిన క్రోటన్ అరోమాటికస్‌తో పోలిస్తే ఈ మొక్క ప్రత్యేకమైన నిర్మాణం, పునరుత్పత్తి లక్షణాలను కలిగి ఉన్నట్లు నిర్ధారించారు. ఈ ఆవిష్కరణ తూర్పు కనుమల అపార జీవ వైవిధ్య సంపదను ప్రతిబింబించడమే కాకుండా, ఆ ప్రాంతంలో మరింత లోతైన శాస్త్రీయ పరిశోధనల ఆవశ్యకతను చాటింది. అత్యంత పరిమిత ప్రాంతంలో మాత్రమే కనిపించడం, సహజ ఆవాసాలపై పెరుగుతున్న ముప్పు క్రోటన్ ఉబ్బలమడుగెన్సిస్ జాతిని అంతరించిపోయే ప్రమాదంలో ఉన్న జాతిగా పరిశోధకులు గుర్తించారు. ఈ శాస్త్రీయ ఆవిష్కరణలు జీవ వైవిధ్యం, పర్యావరణ పరిరక్షణ, రాష్ట్ర సహజ వారసత్వ సంపద సంరక్షణ పట్ల కూటమి ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తోంది.

# మరిడమ్మ ఆలయంలో ఘనంగా చండీహోమ పూజలు



**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** పెద్దాపురం మరిడమ్మ అమ్మవారి ఆలయంలో చండీయాగ పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణధికారిణి కె విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఆషాడ మాస పూజల్లో భాగంగా పౌర్ణమి సందర్బంగా లోక కళ్యాణార్థం ఈ చండీహోమ పూజలు చేపట్టినట్టు ఆలయ అధికారి చెప్పారు. ఆలయ వేద పండితులు నిర్వహించిన పూజల్లో పట్టణ ప్రముఖులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో పత్రికా రంగం కీలక పాత్ర పోషిస్తుంది : మంత్రి సత్యకుమార్ యాదవ్






**విజయవాడ, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఈరోజు విశాఖపట్నంలో పత్రికా సమాచార కార్యాలయం (పిఐబి) విజయవాడ ప్రాంతీయ కార్యాలయం, సమాచార మరియు ప్రసార మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో జిల్లా మరియు గ్రామీణ విలేకరుల కోసం ఏర్పాటు చేసిన ఒక రోజు మీడియా వర్క్‌షాప్ "వార్తాలాప్"ను ప్రారంభించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో సంక్షేమం, అభివృద్ధి మరియు సుపరిపాలనతో కూడిన 12 ఏళ్ల పాలనను పురస్కరించుకుని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమాలలో భాగంగా ఈ వర్క్‌షాప్‌ను నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి విలేకరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ.. గడిచిన పన్నెండేళ్లలో వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, మౌలిక సదుపాయాలు, ఆరోగ్య సంరక్షణ, విద్య, మహిళా సాధికారత, డిజిటల్ గవర్నెన్స్, ఆర్థిక విలీనం మరియు సామాజిక సంక్షేమం వంటి వివిధ రంగాలలో భారత ప్రభుత్వం సాధించిన అద్భుతమైన పురోగతిని, విజయాలను ప్రస్తావించారు. ప్రభుత్వ విధానాలు, పథకాలు లక్షలాది మంది పౌరుల జీవితాల్లో విప్లవాత్మక మార్పులను తీసుకొచ్చాయని, అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణానికి బలమైన పునాది వేశాయని అన్నారు. ప్రజాస్వామ్య సమాజంలో విలేకరుల ప్రాముఖ్యతను ప్రస్తావించిన మంత్రి సత్యకుమార్.. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి ఖచ్చితమైన, వాస్తవిక సమాచారాన్ని ప్రజలకు చేరవేయాలని పిలుపునిచ్చారు. జిల్లా, గ్రామీణ విలేకరులు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. లబ్ధిదారుల్లో సంక్షేమ పథకాల పట్ల అవగాహన కల్పించడంలో వీరు కీలక పాత్ర పోషించగలరని వ్యాఖ్యానించారు. విలేకరులను ఉద్దేశించి పిఐబి విజయవాడ డైరెక్టర్ శ్రీ జి.సురేష్ కుమార్ మాట్లాడుతూ.. వివిధ విధానాలు, కార్యక్రమాలు, ప్రాజెక్టులపై ప్రామాణికమైన, వేగవంతమైన సమాచారాన్ని అందించడం ద్వారా ప్రభుత్వానికి, విలేకరులకు మధ్య పిఐబి ముఖ్యమైన అనుసంధానకర్తగా పనిచేస్తుందని తెలిపారు.

ఇటువంటి కార్యక్రమాలు వివిధ ప్రతిష్టాత్మక పథకాలు, ప్రణాళికలు, అభివృద్ధి కార్యకలాపాలపై మీడియాకు విస్తృతమైన అవగాహన కల్పించడానికి తోడ్పడతాయన్నారు. కేంద్ర ప్రభుత్వానికి చెందిన వివిధ శాఖల సీనియర్ అధికారులు ఈ కార్యశాలలో ప్రసంగించారు. డిఫెన్స్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ సుజీత్ రెడ్డి.. రక్షణ మరియు జాతీయ భద్రతలో సమర్థవంతమైన సమాచార మార్పిడి గురించి మాట్లాడారు. కస్టమ్స్ అదనపు కమిషనర్ ఎన్. బలరామ్, ఐఆర్ఎస్, వ్యాపార సౌలభ్యం మరియు ఆర్థిక అభివృద్ధిలో కస్టమ్స్ పాత్రను వివరించారు. సౌత్ కోస్టల్ రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ బాలాజీ కిరణ్, ఐఆర్‌టీఎస్, భారతీయ రైల్వే సాధించిన విజయాలు మరియు ప్రస్తుతం కొనసాగుతున్న ప్రాజెక్టులను వివరించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై విలేకరులు తమ అభిప్రాయాలను పంచుకున్న పరస్పర చర్చా కార్యక్రమంతో ఈ కార్యశాల ముగిసింది.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan